# నాలుగు ప్రయోగాలు

## (నాటికలు)

కొత్తపల్లి బంగార రాజు

నటాలి
ప్రచురణలు



'నాటక అభిజ్ఞ', 'కళా సేవామణి',
'నాటక కళారత్న', 'ప్రపూర్ణ కళానిధి',
'నాటక విద్యాసాగరుడు' 'లలితకళా వాచస్పతి'
'నాటకరంగ కంప్యూటర్'
'ప్రయోగాత్మక నాటక చక్రవర్తి'

# Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

**DTAA, DTAD, NSD (ITW), Ct.L.P.(O), Drg. Gr. 1 , B.E. (Mech.),**
**Ct. Homeopathy, M.B.A., PGDAS, Jr.DIF, AMIE.**
**Ct. Introduction to Acting (U.S.A.)**

<u>బిరుదు ప్రదాతలు</u>-

శ్రీకళా కౌముది(గాజువాక), క్రియేటివ్ కామెడీ క్లబ్(విశాఖ), సంగీత మాధురి(గాజువాక), అభిమాన సంఘాలు-నటాలి (బి.హెచ్.పి.వి.),శ్రీనవ్యకళా సమితి (హరిపాలెం,అనకాపల్లి.), అక్షర ఆర్ట్స్(ఏలూరు),శ్రీపైడిమాంబ విజయకళానికేతన్(విజయనగరం),కళారంజని ఆర్ట్స్& శ్రీ ఋషి సేవా సంస్థ (పెదగంట్యాడ)...

<u>పురస్కారములు</u>-

విశాఖ కల్చరల్ అకాడమీ, విశాఖఫైన్ ఆర్ట్స్&కల్చరల్ అకాడమీ, TRR ఛారిటబుల్ట్రస్ట్, కూరెళ్ల గ్రూప్ట్రస్ట్స్, శ్రీప్రభాసాంబ సాహితీపీఠం, A.P. Govt. (10 వేలు నగదు), కళావేదిక, గరిమ సాంస్కృతిక వేదిక(విశాఖ), రుద్రరాజు ఫౌండేషన్(గణపవరం), వేదుల హరి(బొబ్బిలి), ఆంధ్ర సారస్వత సమితి(మచిలీపట్నం)...

<u>సత్కారములు</u>-

<u>విశాఖ</u>: కొ.న.నా.కల్చరల్ అకాడమీ; పి.ఎ.సి.టి.;ఏ.యూ.థియేటర్ ఆర్ట్స్;విశాఖ సాహితి, AVK జూ॥కాలేజి&రంగస్థల కళాకారుల సమాఖ్య(గాజువాక);CWC స్టీల్ప్లాంట్(ఉక్కునగరం).

<u>పెదగంట్యాడ</u>: సాహిత్య సుధ ; A.P.Z.G.S.

<u>పాలకోడేరు</u>: Z.P.H. స్కూలు; జూ॥ కాలేజి; శ్రీగోస్తనీనది తీర్థోత్సవ కమిటీ;

<u>భీమవరం</u>: DNR కాలేజి; గురజాడ కళానికేతన్.

ఎ.పి.ప్రేక్షకసటీ,నటనసమాఖ్య&క్షత్రియసేవాసంఘం(విజయవాడ),సాహితీమిత్రులు(బందరు), ప్రగతికళామండలి(సత్తెనపల్లి),తెలుగుసాహితీసమాఖ్య(తాడేపల్లిగూడెం),వల్లవిఆర్ట్స్(ప్రొద్దుటూరు), జాహ్నవి(అనపర్తి),అ.వో.పా.(ఖమ్మం),రమ్యసాహితీసమితి(పెనుగొండ),శ్రీకళాసమితి(బొబ్బిలి), శ్రీకృష్ణదేవరాయలు సాహిత్య, సాంస్కృతిక సేవాసమితి(ఒంగోలు),పొన్నూరు నాటకకళాపరిషత్, గుంటూరుజిల్లా రచయితల సంఘం(చిలకలూరిపేట), అరవింద హైస్కూల్(కుంచనపల్లి), చైతన్య భారతి(గజపతినగరం),ఇండియన్ హైకూక్లబ్(అనకాపల్లి),అభినయ థియేటర్ట్రస్ట్ (హైదరాబాదు).

<u>కవిసత్కారాలు</u>- కృష్ణాజిల్లా రచయితలసంఘం(విజయవాడ);అమర్ఆర్ట్ ఎకాడమీ(భీమవరం), విశాఖ సాహితి; సృజన..విశాఖ .....

## నాలుగు ప్రయోగాలు

# యం.ధర్మరాజు

(ప్రయోగాత్మక ఏక పాత్రాభినయం)

# యూనియన్ లీడర్

(ఏక పాత్ర ప్రాసంగిక నాటిక)

# సత్

(స్వీయ నటనా నాటిక)

# మాయామయము

(దృశ్యంలో నటుడు లేని నాటిక)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

**Er. కొత్తపల్లి బంగార రాజు**

( రారాజు )

64

**నటాలి**

(Experimental Theatre Centre)

---------------- Er. కొత్తపల్లి బంగారు రాజు ( రారాజు ) రచనలు ------------

39 టీ.వీ. & స్క్రీన్ యాక్టింగ్ (T.V. & SCREEN ACTING)

69 ఫిల్మ్ యాక్టింగ్ (FILM ACTING)

*40* నటనా శిల్పం (TheTechnique of Acting)

* నటనకు నాంది (శ్వాస సాధన, స్వర సాధన, శారీరక సాధన, పాత్ర సృష్టి ... )

* *నట శిక్షణాలయం* (ఆంగిక,సాత్విక,వాచిక,ఆహార్యాభినయాలు,దుస్తులు,సెట్టింగ్,లైటింగ్)

* నటనలో ఉత్తమ శిక్షణ (కాబోయే నటీనటుల కోసం...)

* ఆధునిక తెలుగు నాటక రంగం- ప్రయోగాలు

(ప్రయోగాత్మక నాటకరంగం,మూకాభినయ నాటకరంగం,ముఖవాడ నాటకరంగం,వీధి నాటకరంగం)

23 *పాత్ర ధారణ* * *బెస్ట్ సెట్* (డ్రామా, టీ.వీ., సినిమా)

* *సంభాషణలు* * *నట శిక్షణ* - *సద్యోనటన*

21 *బాల నట శిక్షణ* 22 *రంగ శిల్పము*

24 *మన నాటక రంగం* (ఆదర్శమూర్తులు) (ప్రసంగములు)

26,27,28'*మానవుడే నా సందేశం*'ఆకాశవాణి ప్రసంగాలు(సంగ్రహజీవితచరిత్రలు)-3భాగాలు

29 నటుడు ("*నటుడి కదలికలు*") (*ఉత్తమ నటుడు కావాలంటే...*)

30 నటన ("*నటుడి చర్యలు*") (*ఉత్తమ నటన కోసం...*)

31 దర్శకుడు ("*నటుడు-పాత్ర*") (*ఉత్తమ దర్శకుడు కావాలంటే...*)

32 దర్శకత్వం ("*నటుడు-స్వరము*") (*ఉత్తమ దర్శకత్వం కోసం...*)

33 నాటక ప్రతి (*నాటకం-పాత్రలు*) (*ఉత్తమ నాటక రచన కోసం...*)

25 *నాటక రచయిత* (నాటక రచయిత కావటం ఎలా?)

* *ఆదర్శమూర్తులు* -1 & -2 కవిశేఖరులు (20-నాటక కర్తల సంగ్రహ జీవిత చరిత్రలు)

*ఆదర్శమూర్తులు* -3 రంగరత్నాలు & -4 నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు)

*48* పాశ్చాత్యనాటక కర్తలు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

67 పాశ్చాత్యనాటక ప్రముఖులు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

54 నాటక శైలి (రియలిజం,నేచురలిజం,సింబాలిజం,సర్రిలిజం,ఎక్స్ప్రెషనిజం,అబ్సర్డిజం..)

* *రంగస్థల రహస్యాలు* (Special Visual and Sound Effects)

55 దీపన శిల్పం (*ఉత్తమ దీపనం కోసం...*) (TECHNIQUE OF LIGHTING)

70 దుస్తుల పరికల్పన (COSTUME DESIGN) 71. మేకప్ (MAKEUP)

61 వ్యక్తిగత నటశిక్షణ; 66. సంస్కృత నాటక కర్తలు; 101) సంగీత స్వర కర్తలు

65 నాటకం-దృశ్యం (నిర్మాణము) 68. నాటకం-నటన (జీవితరంగం-నాటకరంగ)

62 రంగ సామగ్రి 63. రంగస్థల కళ

73 దర్శకుడు - చిత్రీకరణ ('ఉత్తమ దర్శకత్వం' కోసం...) (PICTURIZATION)

74 దర్శకుడు-పాత్రచిత్రణ (DIRECTOR-CHARACTERIZATION)

75) 4 అభినయములు & 100) 9 రసములు (నాట్యశాస్త్రం)

99) స్క్రీన్ ప్లే-రూప నిర్మాణము (SCREENPLAY-ANATOMY)

00) ప్రొడక్షన్‌లో దర్శకుడు & 00) కథా వికాసం (STORY DEVELOPMENT)

00) పాత్ర వికాసం (CHARACTER DEVELOPMENT) 00) ఉత్తమ విద్యార్థి

* నట పదకోశము (ఇంగ్లీషు-తెలుగు) (English-Telugu DICTIONARY)

--------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు -------------

* ఆధునిక తెలుగు నాటకరంగం వ్యాసాలు : 34 *నాటకం అల్పాయుష్మాన్ భవః !*

& 35 *నాటకాంతంహి సాహిత్యం !* & 36 *కావ్యేషు నాటకం రమ్యం !*

& 72 *సర్వ జన రంజకం నాటకం!* & * *తెలుగు నాటక రంగం* (వ్యాసాలు)

* 38 నాటకం వేయనివ్వండి.. ప్లీజ్! (వ్యాసాలు) & 37 నటిద్దాం...రండి ! (వ్యాసాలు)

* *నా నా టి నా టి క కథలు* (నా కథలు నాటి కథలు నాటిక కథలు)

(10-కథలు& 20-పాటలతో *చంద్రిక* (జానపద నృత్య గేయనాటకం)&2-మూకాభినయ నాటికలు

*కోతివిద్యలు కూటికొరకే* (జంతు సంరక్షణ); *మనసారా...మాను సారా...* (మద్యపాన నిషేధం)

* *ఏకోనారాయణ* (ఏక పాత్ర నాటిక) & *మనిషి లో మనిషి* (ఒకటిన్నర నిమిషాల నాటిక)

-*ఎంకి* (జానపద నృత్య గేయ నాటకం) & *మనిషి మనిషే* (మూకాభినయ నాటిక)

* *కనరు వినరు మూర్ఖులు* (ఆరోగ్యకరమైన ప్రయోగాత్మక నాటిక)

* *నీ కన్నా పశువు నయం* (పిల్లలు-పశువుల్లా, ఆడి- పాడి-చెప్పే నీతి కథ)

* *కనబడుటలేదు* (అక్షరజ్యోతి- బాల కార్మికుల నాటిక)

* *క్యూ (1,2,3,4,5)* (ఆధునిక వీధి నాటకం-వినియోగదారుల ఉద్యమనాటిక)

* *ఆలు* & *కన్నె కన్న కలలు* (మగ పాత్రలేని నాటిలు)

* *రక్తం రంగు ధారం* (THREAD OF SCARLET) అపరాద పరిశోధన,అనువాదనాటిక

*42 గ్రహణం విడిచిన పూర్ణిమ* (స్త్రీ వాద నాటిక - మద్యపాన నిరసన నాటిక)

*41 ఆ...క...లి...* (CRY OF THE POOR) -ఆ...క...లి...చావాలి. మనుషులు కాదు.

*46 దేహాంతరప్రాప్తి* (పునర్జన్మ లేక ముక్తి) (నవలా నాటకం) తెలుగులో తొలి ప్రయోగం!

56) *చిన్నమ్మాయి పెళ్లితాంబూలం* (స్త్రీ పాత్రలేని నాటిక)

57) *వ.ని.త.* (స్త్రీ పాత్రలేని నాటిక) (ప్రయోగాత్మక నాటిక)

58) *తీరని బంధం* (స్త్రీ పాత్ర లేని నాటిక)

59) *ఎంకి* (జానపద నృత్య గేయ నాటకం) శ్రీనండూరివారి ఎంకిపాటలు ఆధారం

60) *గబ్బిలము* (చారిత్రక పద్యనాటకం) శ్రీగుఱ్ఱం జాషువా ఖండకావ్యం ఆధారం

64) నత్ (స్వీయ నటనా నాటిక), మాయామయము (దృశ్యంలో నటుడు లేని నాటిక)

యం.ధర్మరాజు(ప్రయోగాత్మక ఏకపాత్రాభినయం),యూనియన్ లీడర్ (ఏకపాత్ర ప్రాసంగిక నాటిక)

76) బలవంతురాలుఏకపాత్ర సంభాషణం), మూడు ముగింపులు !?

కలికి కామాక్షి (గేయనాటిక), విముక్తి (కిడ్నాప్ కథ), ఓ శ్రామిక గీతం (నృత్యం)

* *రంగాలంకరణ* (తెలుగు విశ్వవిద్యాలయం -ప్రసంగము)

50) ప్రయోగాత్మక నాటకరంగం (అమెరికా 3 వ తెలుగు మహాసభలు -ప్రసంగము)

51) నాటకం-తెలుగు భాష,సాహిత్యం,పత్రికా రచన(యు.జి.సి. జాతీయ సదస్సు-ప్రసంగం)

52) ఆధునిక తెలుగు నాటక రంగం-దృశ్యపరికల్పన (ఎ.యూ. సెమినార్-ప్రసంగం)

53) జానపద కళలు (చిత్రలేఖనం) (రాష్ట్ర స్థాయి సదస్సు-ప్రసంగం)

* *రారాజు* (స్వీయ చరిత్ర) & *47 ప్రయోగాత్మకనాటక చక్రవర్తి* (జీవిత రేఖాచిత్రణ)

* *నటాలి చరిత్ర'* & * *శ్రీ కళా కౌముది చరిత్ర*

* *రారాజు కవితలు* (గురజాడ, గిడుగు, గరికపాటి, పాతూరి, ఉగాది కవితలు, సాయి పాటలు)

* ఏక పాత్ర (అభినయము, రచన, దర్శకత్వము) & * లఘునాటికలు (SKITS)



**కథా రచయిత, ప్రయోగాత్మక నాటక రచయిత, కవి, వక్త, ప్రయోక్త, కార్యకర్త, నాటక ప్రవక్త, రేడియో వక్త, విద్యావేత్త, బహుభాషా వేత్త, యోగాభ్యాసకుడు, ఉపాధ్యాయుడు, రైతు, ఫోటో గ్రాఫర్, ఈతగాడు, నాటక - చిత్రకళా న్యాయనిర్ణేత, చదరంగం ఆటగాడు,ప్రచారకుడు,ప్రయాణీకుడు,రూపశిల్పి, రంగశిల్పి, విమర్శకుడు, నటుడు,దర్శకుడు, చిత్రకారుడు, అనువాదకుడు, ఇంజినీర్, శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త, సహస్రాధిక ప్రసంగ కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి.**

---

*రచయిత* - Er. కొత్తపల్లి బంగార రాజు. *కలం పేరు* - రారాజు.

*జన్మదినం* - 1 , ఫిబ్రవరి, 1947 - 'ప్రయోగాత్మక నాటకరంగ దినోత్సవం'

*వక్త* - ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ (అమెరికా) సభల్లో (1 3 0 0) ప్రసంగించిన 'సహస్రాధిక ప్రసంగ కర్త'.

- ఆకాశవాణి విశాఖ కేంద్రంలో (105+3) ప్రసంగించిన 'శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త'.

*నటన* - సౌజన్యారావు(కన్యాశుల్కం),రాజాఈడిపస్(రాజాఈడిపస్),లార్డ్ మెకార్డీ(జాతీయజ్యోతి),శంకరం(ఫణి)

*దర్శకత్వం* - శిరీషిక(డా.అబ్బూరి),విదూషకుని ఆత్మహత్య(శ్రీశ్రీ), యుగసంధ్య(డా.అత్తిలి),ఎంకి(నండూరి)

*రంగశిల్పి* - శిరీషిక(డా.అబ్బూరి),లయ(డా.అబ్బూరి),రాజాఈడిపస్(ఎల్.సుబ్బారావు),సినీవాలి(సి.ఆత్రేయ)

*రూపశిల్పి* - క్యూ(1,2,3,4,5),కోతివిద్యలు కూటికొరకే,మనసారా...మాను సారా...,కనబడుటలేదు(రారాజు)

*రచనలు* - నీ కన్నా పశువు నయం, కనరు వినరు మూర్ఖులు, ఏకోనారాయణ, దేహాంతరప్రాప్తి, ఆలు, క్యూ

*రంగస్థల గ్రంథాలు* - బాల నటశిక్షణ, సద్యోనటన, సంభాషణలు, రంగస్థల రహస్యాలు, రంగ శిల్పము, పాత్రధారణ, నటన, దర్శకత్వం, నాటకప్రతి, బెస్ట్ సెట్, దీపనశిల్పం, దుస్తులు, నటశిక్షణాలయం, టీ.వీ.&స్క్రీన్ యాక్టింగ్, నటనలో ఉత్తమశిక్షణ, నటనకు నాంది, నటనాశిల్పం, నాటక శైలి, మేకప్, ఆధునిక నాటక రంగం-ప్రయోగాలు, పాశ్చాత్యనాటక కర్తలు, నాటక రచయిత, నటుడు, దర్శకుడు, ఆదర్శమూర్తులు, కవిశేఖరులు, రంగరత్నాలు, నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు) .......

*వక్త :* మన నాటక రంగం (ప్రసంగములు); 'మానవుడే నా సందేశం' (ఆకాశవాణిలో 105 ప్రసంగాలు)

*వ్యాస కర్త* : నాటకం అల్పాయుష్మాన్ భవః !, నాటకాంతంహి సాహిత్యం !, కావ్యేషు నాటకం రమ్యం!, సర్వ జన రంజకం నాట్యం!, తెలుగు నాటక రంగం మొ॥ వ్యాస సంకలనాలు.

*కవి* : 'రారాజు కవితలు' (కవితా సంకలనం)

*కథకుడు* : 'నా నాటి నాటిక కథలు' (కథా సంకలనం)

*టీ.వీ.నటులు* : ' వేట' (సి.ఐ.పాత్ర, టెలీ ఫిల్మ్-2005); 'స్ట్రగ్లర్స్' (ఫాదర్ పాత్ర, టెలీ ఫిల్మ్-2010)

*ఇంటర్వ్యూలు* : ఆకాశవాణి విశాఖ; దయాల్ సిటీ కేబుల్; ఆర్ టీ.వీ.; 41 పత్రికా ఇంటర్వ్యూలు.

*ఉపాధ్యాయుడు* : నట శిక్షణాతరగతులు & ఎ.యూ. థియేటర్ ఆర్ట్స్ (ఎక్స్‌టర్నల్-ఫేకల్టీ & ఎగ్జామినర్)

*పదవులు* - కన్వీనర్ 'నటాలి' & వ్యవస్థాపకులు 'శ్రీకళా కౌముది' (Cell 93472 68860)

*నివాసస్థలం* - MIG-IIA 287 వినాయకనగర్, పెదగంట్యాడ, విశాఖ-44 (Ph. 0891-2516758)

*స్వగ్రామం* - పాలకోడేరు, భీమవరం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా. (Ph. 08816-248 363)

నట శిక్షణ

# నాలుగు ప్రయోగాలు

64

Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

ప్రతుల కాలం - 0 / 201
పుస్తక రూపం - దీ. 10-08-2012
- శ్రీమతి చిరంజీవిణి 62 వ జన్మదినోత్సవం

ప్రతులు - కోరిక మీద కావలసి నన్ని-

వెల - 40 రూ.లు

హక్కులు - సర్వ హక్కులు రచయితవి.
(ఈనాటికలు ప్రదర్శించేవారు విధిగా తెలియపర్చాలి. ఇది వారి బాధ్యత.)

మనవి -"నాటక సమాచారం పంపండి! నాటక గ్రంథ రచనకు సహకరించండి!"
-"నాటక గ్రంథాలు కొని, చదవండి! నాటకరంగ ప్రగతికి సహకరించండి!"
-"నాటక రంగానికి ప్రచారం తక్కువని మర్చిపోకుండా సహకరించండి!"
-"మీ అమూల్యమైన సూచనలు,సలహాలు వ్రాసి, నటాలికిసహకరించండి!"

ప్రతులకు - రచయిత / కన్వీనర్ / డైరెక్టర్ ( 'నటాలి' )& పోష్టల్ ట్యూషన్
MIG - II A 287 (VUDA Colony), Vinayak Nagar
, PEDA GANTYADA (PO), Visakhapatnam-530 044
Res. Ph. (0891) 2516758.Cell No. 934 72 688 60



చేత - నటాలి
(Experimental Theatre Centre)

**దవళ సన్యాసిరావు**

**49-55-5 'ద్వారకామాయి'**

**విద్యుత్ నగర్**

**విశాఖపట్నం- 530 024**

**ది. 21-12-2012**

## మనసు మాట

'మనసున్న చోట మనువు' అంటారు! గర్వంగా '<u>రారాజు</u>' అని కలంపేరు పెట్టుకొన్న ఆ బంగా'<u>రరాజు</u>' యొక్క మనస్సు, ఆలోచన, దృక్పథం అంతా నాటకం.... నాటకం.... నాటక ప్రయోగం! అందుకోసం కొత్త కోణంలో అన్వేషణ. తాను ఎప్పుడూ మనుషులవైపు, సమాజంవైపు, సంఘంవైపు తొంగిచూస్తూనే ఉంటాడు. "మీకు అనిపించడంలేదా... కనిపించడంలేదా... ఈ చేదునిజాలు... ఇది యదార్థజీవుల గాథ! ఇది మాత్రం నిజం. అదే నిజం! అందుకే అక్షరరూపం ఇస్తున్నా"నంటూ, తన మస్తిష్కపుటలలో దొలిచేస్తున్న నగ్న సత్యపు ప్రతిబింబాలే చిరంజీవి కొత్తపల్లి బంగారరాజు ప్రయోగాత్మక ఏకపాత్రాభినయాలు. ఇవేకాక, ఇంకా ఎన్నో నాటికలు...! చిత్రమేమిటంటే... "***నీకెందుకుగురూ డైలాగులను దంచేస్తాను, రంగస్థలాన్ని చించేస్తాను***" అని పేరున్న దర్శకులతోను, ఎంతో అనుభవం వున్న నటులను అవాక్కుచేస్తున్న తెలిసితెలియని ఈ తరం రంగస్థల నటులు సిగ్గుపడకుండా, తనను తాను మోసం చేసుకోకుండా ... <u>రారాజు రాసిన రంగస్థల మెళుకువలు, రహస్యాలు, తప్పక తెలుసుకోవాలని నా కోరిక. ఇతను వ్రాసినవన్నీ ఒక శతకం పైగా ఉన్నా, వాటిలో కొన్నింటినైనా ఈ తరం నటులు చదవగలిగితే, గ్రహించగలిగితే కొంతలో కొంతైనా తెలుసుకోగలరని నా ఆశ.</u>

తెలుగులో తొలి ప్రయోగంగా రారాజు అక్షరబద్ధం చేసిన "**<u>యం.ధర్మరాజు</u>**" ఏక పాత్రాభినయంలో "***ఓ నటుడా నీకు సెల్యూట్***" అని నాటక ప్రియులు అనుకోక తప్పదు. ఎందుకంటే... వేలాది ప్రేక్షకులను మెప్పించి, వందల్లో బహుమతులు అందుకున్న ఆ యం.ధర్మరాజు చేతిలోని పాశమే ఆమె ప్రాణంతీసిందా? కాదు... కాదు... ఆతని తాపత్రయాన్ని ఆ పాశం లాగేసి జబ్బుతో బాధపడుతున్న తన భార్యకు సరైన వైద్యపరీక్ష లేక ప్రాణంతీస్తుంది. కాని ఆ మొహానికి వేసుకున్న రంగు మరో ప్రదర్శనకు సిద్ధం అవుతుంది. ఈ ఏక పాత్రాభినయాన్ని ప్రదర్శించడానికి ప్రయత్నించండి. మనసుంటే మీరు తప్పక చేయగలరు!



"**యూనియన్ లీడర్**"- ఇది శ్రామికకుటుంబాల దారుణ వ్యవస్థకి రూపకల్పన! ఇదీ మా సమస్య అని గొల్లు గొల్లున గోడు వినిపించిన ఆ శ్రామిక జనానికి '***మా నాయకుడు తప్పకుండా మా ఆశలు నెరవేరుస్తాడు***' అని అనుకునేలోపలే '**లా**' అతన్ని లాక్కెళ్లిపోతుంది. అప్పుడు ఇంకేముంది? సామాన్యుని రోధన అరణ్యరోధనే అని చెప్పే ఇంకో మంచి ప్రయోగం ఇది!

"**సత్**"-దీన్ని స్వీయ నటనా నాటిక అన్నాడు- రారాజు అన్న కలం పేరున్న ఈ రచయిత! ఇది మతసామరస్యం కోసం రాసిన మంచి ప్రయోగం! అసలు మతసామరస్యం ఎక్కడుంది? ఎలావుంది? అసలు మూలం ఎక్కడుంది? అదెలా తెలుస్తుంది? అదే ఆలోచించి తెలుసుకోండి! అప్పుడే మన భారతం నిండైన బంతిపూలతోట అవుతుంది. ఇలాంటి రచనకు రచయిత ముందడుగు వేయడం గర్వించ దగ్గ విషయం అని అనడానికి నాకు ఎలాంటి సందేహం లేదు. ఓ పేరున్న నటులారా ! మీరూ ప్రదర్శించడానికి ప్రయత్నించి విజయవంతం చేయండి!

రచయిత కలం నుండి జాలువారిన మరో మచ్చుతునక "**మాయామయము**"- ఇది అసలు సిసలైన ప్రయోగం! రంగస్థలం మీద నటుడు లేకుండా అది నాటకం ఎలా అవుతుంది? అని అనుకోవచ్చు, కాని ఇక్కడ అవుతుంది ! అందుకే ఇది ప్రయోగం అయ్యింది! ఈ రంగస్థల ప్రయోగం కోసం, ప్రదర్శన కోసం అవగాహనా పూరిత రంగాలంకరణ, రంగోద్దీపనం కావాలి. దృశ్యానికి - అదృశ్యానికి మధ్య చక్కని గళం, భావపరంపరలు తెలిసిన గాయకుడు కావాలి. ఓ చంటిపిల్ల ఏడుపు, ఓ స్త్రీ గొంతు సమయానుకూలంగా వినిపించేలా శ్రద్ధ తీసుకుంటే, చూచిన ప్రేక్షకులు మెచ్చుకుంటే, ఓ ప్రదర్శకులారా మీరు ఎందుకు కారు ప్రదర్శనా రారాజులు!

రచయితకు నిండు మనసుతో శుభాభివందనములు! శతాయుష్మాన్ భవః! అంటున్నాడు...

మీ

**దవళ సన్యాసిరావు**

రచయిత, నటుడు



ఫొటో: ది.27-03-2010 న ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో పౌర గ్రంథాలయంలో నాటక రచయితలను కొ.న.నా. ఛారిటబుల్ ట్రస్ట్ సన్మానించింది. ఆ సందర్భంగా సన్మానించబడిన రారాజు, కొరిటాల ప్రభాకరరావు,దవళ సన్యాసిరావులు.

## <u>ఏక పాత్రతో ప్రయోగం !</u> ది.29-07-2012

" వందేమాతరం "

ఎందరో మహానుభావులు ! అందరికీ వందనాలు !!

ఏక పాత్రాభినయాలకు తెలుగు నాటకరంగంలో ఒక విశిష్టస్థానం ఉంది. ప్రదర్శన సౌలభ్యం చేత అనేక మంది నటులు ఏక పాత్రాభినయాలు చేస్తుంటారు. కొత్త నటులకు మంచి అవకాశంగా భావిస్తారు. విద్యాలయాల్లో విద్యార్థులకు ఏక పాత్రాభినయాలు పోటీలు నిర్వహిస్తుంటారు. మామూలుగా ఆంధ్రనాటకరంగంలో నాటిక / నాటకాలు పోటీల వలెనే నటులకు ఏక పాత్రాభినయాల పోటీలు కూడా నిర్వహిస్తుంటారు.

ఏక పాత్రాభినయాలలో సాంఘిక పాత్రలు - పిచ్చివాడు, త్రాగుబోతు మొ॥వి., చారిత్రక పాత్రలు - అల్లూరి సీతారామరాజు, చాణక్యుడు, మొ॥వి., పౌరాణిక పాత్రలు - దుర్యోధనుడు, అశ్వద్ధామ, మొ॥వి. నటులు వేస్తుంటారు. ఇలా ఒక పాత్రను ఒక నటుడు నటించడాన్ని ఏక పాత్రాభినయం అంటారు.

నేను అనేక ప్రయోగాలు నాటకరంగంలో చేస్తూ ఈ ఏక పాత్రాభినయాలలో కూడా ప్రయోగం చేయాలని చాలా సంవత్సరాల నుంచి అనుకుంటున్నాను.

దుర్యోధనడు పౌరాణిక పాత్రను, ఆ పాత్ర ధరించే నటుడు యం.ధర్మ రాజు జీవితం కొంత మేరకు కలిపి ప్రదర్శించాలనే ఆలోచనతో దీనిని రూపకల్పన చేశాను. ఇందులో దుర్యోధనడు పౌరాణిక పాత్ర కొంత భాగం, నటుడు యం.ధర్మ రాజు జీవితంలో కొంత భాగం కలగలిపి ద్విపాత్రాభినయంగా వైవిధ్యంతో దీనిని నటించే వ్యక్తి ప్రదర్శించవలసి వస్తుంది. ఈ ఏక పాత్రాభినయం చేసే వ్యక్తి అటు దుర్యోధనుడుగా, ఇటు యం.ధర్మరాజుగా వ్యత్యాసం నటనలో చూపించవలసి వస్తుంది. ఒక ప్రక్క చక్రవర్తిగా, మరో ప్రక్క సామాన్యుడుగా గొప్ప వ్యత్యాసం నటనలో ఉండాలి.

యం.ధర్మరాజు పాత్రనే నేటి 'వ్యక్తి' ప్రదర్శించడం చేత ఇది ఏకపాత్రాభినయంలోకే వస్తుంది. యం.ధర్మరాజు అనే నటుడు దుర్యోధనుడు ఏకపాత్రాభినయాల్లో పాల్గొని అదే దుస్తులతో తన ఇంటికి తిరిగి వచ్చినప్పటి నుంచి కథ ప్రారంభమైంది. దుర్యోధనుడు పాత్రను యం.ధర్మరాజు వేశాడు, అంటే ఆ పాత్ర ధరించిన నటుడ్ని నేడు ప్రదర్శించే 'వ్యక్తి' చేయాలి. ఈ ఏక పాత్రాభినయంలో చాలా వైవిధ్యం ఉంటుంది.

ఈ పుస్తకానికి ముందు మాటలుగా "<u>మనసు మాట</u>" రాసిన గౌరవనీయులు శ్రీ దవళ సన్యాసిరావు గార్కి హృదయపూర్వక కళాభివందనములు!

ఈ పుస్తకంలో ప్రస్తావించిన ప్రయోక్తలకు, సహకరించిన వ్యక్తులకు నా కృతజ్ఞతలు.

సర్వేజనః సుఖినోభవంతు !

జైహింద్ !!! కొత్తపల్లి బంగార రాజు

అంకితం - కందుకూరికి భక్తితో -



# తెలుగులో తొలి ప్రయోగం

## యం.ధర్మరాజు

(ప్రయోగాత్మక ఏక పాత్రాభినయం)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )

64 అ

## నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

---

# యం.ధర్మరాజు

## (ప్రయోగాత్మక ఏక పాత్రాభినయం)

---

(తెర లేచింది.)

(సమయం : అర్థరాత్రి సమయము.

స్థలం : అది యం. ధర్మరాజు ఇంట్లో ముందుగది.

యం. ధర్మరాజు 'దుర్యోధనుడు' వేషంలో ఉన్నాడు. ఏకపాత్రాభినయ ప్రదర్శన ఇచ్చి ఇంటికి వస్తున్నాడు. తన ఇంట్లో ముందుగది వీధి గుమ్మంకాక, ప్రక్కగుమ్మం తలుపు తాళం తీసుకొని ప్రవేశిస్తాడు.

ఎడమ చేతిలో ఓ పెట్టె వుంది. తను ప్రదర్శనకు వెళ్తున్నప్పుడు, దీనిలోనే తన పాత్ర దుస్తులు, తన బట్టలు పట్టుకొని వెళ్లి వస్తుంటాడు.

ఇది ప్రయోగం కావున ధర్మరాజు ముందుగది సెట్టింగ్ వేయవచ్చు, వేయకపోయినా పర్వాలేదు. కాని ఓ టీ పాయ్, ఓ టేబుల్, రెండు కుర్చీలు ఉంటే మంచిది. పెద్ద నిలువుటద్దంగల డ్రస్సింగ్ టేబుల్ పెడితే పెట్టవచ్చును, లేకపోతే లేకపోవచ్చును. లేకపోతే మూకాభినయం చేస్తే సరిపోతుంది.

ఆ గదికి మూడు గుమ్మాలున్నాయి. ఒకటి ఎడమ ప్రక్కకు వీధిలోకి దారి, కుడి ప్రక్క గుమ్మం వీధి పెరటిలోకి దారి, మధ్య గమ్మం పడక గదిలోకి దారి. ఈ మధ్యగుమ్మం ప్రక్కనే ఓ కిటికీ ఉంది. ఇది ఏకపాత్రాభినయం కావున సెట్టింగ్‌లో ఈ గుమ్మాలు, కిటికీ చూపించవలసిన అవసరం ఉండదు, కాని నటుడు ఈ విధంగా గుర్తుంచుకొని అభినయించ వచ్చును. ఇది కేవలం సూచన మాత్రమే!

యం. ధర్మరాజు 'దుర్యోధనుడు' వేషంలో, మెడలో దండలు, భుజం మీద శాలువా, సంకలో ఓ మొమెంటో, ఎడమ చేతిలో పెట్టె, కుడి చేతిలో తాళంకప్ప పట్టుకొని, గదిలోకి ప్రవేశించాడు.) ----------------------------------------

**యం. ధర్మరాజు** : నా జీవితంలో ఈ రోజు మరపురాని సుదినం. ముఖ్యమంత్రిగారి చేతులు మీదగా సన్మానం పొందాను. కేష్ అవార్డ్, జ్ఞాపిక అందుకున్నాను. ఆయనతో ఫొటో జీవితంలోని తీయటి గుర్తుగా హృదయంలో పదిలంగా పదికాలాలపాటు దాచుకొంటాను.

(టీ పాయ్ మీద తాళం కప్పు పెడతాడు. అక్కడే నేల మీద పెట్టె పెడతాడు. మధ్యగది తలుపు దగ్గరకువెళ్లి చూశాడు.తలుపు గెంటితే రాలేదు.)

అన్నపూర్ణా...... అన్నపూర్ణా......

(నెమ్మదిగానే పిలిచాడు. చెవి తలుపు దగ్గరగా పెట్టి అలికిడిని వినడానికి ప్రయత్నించాడు. సమాధానం రాలేదు. వెనుదిరిగి వస్తూ..)

అన్నపూర్ణ గాఢనిద్రలో ఉందేమో... సరే.... దానికి నిద్రభంగం కలగకూడదనే నేను ఈ గుమ్మానికి తాళం వేసుకొని ప్రోగ్రాంకి వెళ్లి వస్తుంటాను. ప్రధాన ద్వారం ద్వారా నా శ్రీమతి తిరుగుతుంటుంది. నా వల్ల ఇబ్బంది పడకూడదనే ఈ పద్ధతి పెట్టుకున్నాం.

నా అన్నపూర్ణని ఎప్పుడుబడితే అప్పుడు నేను లేటుగా వచ్చి లేపి, దాని నిద్ర చెడగొట్టే వాణ్ణి. మొదట్లో అయితే నేను తిరిగి వచ్చేవరకూ భోజనం చేసేది కాదు.. నిద్ర పోయేదికాదు... దాని ఆరోగ్యం పాడుచేసుకొనేది... నేనే తర్వాత నచ్చజెప్పాను... నాతో కలసి భోజనం చేయాలనే ఆలోచన మానుకోమన్నాను. నేను ఒక్కొక్కసారి దూర ప్రాంతాలకు వెళ్ళి ప్రదర్శన ఇచ్చి, అక్కడే భోజనం చేసి ఉండిపోయి, తర్వాత రోజున వచ్చేవాడ్ని. నేను లేకుండానే భోజనం చేయడం అలవాటు చేసుకొంది. తర్వాత నేను వచ్చే వరకూ నిద్రపోకుండా నా కోసం ఎదురు చూస్తూ ఉంటే .... ఈ పద్ధతి పెట్టాను. రెండో గుమ్మానికి తాళం వేసి వెళ్లి, రావడంతో మేలు జరిగింది. అప్పటి నుంచీ నా కోసం ఎదురు చూడకుండా పడుకుంటోంది. అన్నపూర్ణ నిద్రపోతోంది కావును ... ఇక లేపడం అనవసరం!

ఈ ఊళ్ళోనే మా ఊళ్లో సన్మానం కావడం ... వేషంతోనే వచ్చేశాను. ముఖ్యమంత్రి గారు లేటుగా రావడంతో కార్యక్రమం లేటు అయ్యింది. నాకు అలవాటే ... ఇలా లేటు కావడం.... ఇది మామూలే... అంత గొప్ప వ్యక్తి సన్మానం కావడం నా అదృష్టం!

(జ్ఞాపిక టీ పాయ్ మీద పెట్టాడు. శాలువా, పూల దండలు కూడా ఒక్కొక్కటే తీసి, బల్ల మీద పెడుతూ...)

ఈ జ్ఞాపిక కల కాలం గుర్తుండి పోతుంది. మా ఇంటికి వచ్చిన వాళ్లందరూ దీన్ని చూస్తారు. ప్రశంసిస్తారు... అప్పుడు కూడా నా ఆనందాన్ని వాళ్లతో పంచుకుంటాను.

(సీల్డ్ కవర్ విప్పి చూశాడు.)

ఐదు వేల నూట పదహార్లు నగదు బహుమతి. ఇంత పెద్ద మొత్తం రావడం కూడా ఇదే మొదటిసారి... రాష్ట్ర స్థాయి ఏకపాత్రాభినయం పోటీలలో ప్రథమ బహుమతి. ఆయన చేతుల మీదగా అందుకుంటుంటే ప్రేక్షకుల కరతాళ ధ్వనులు మిన్నంటాయనటంలో ఆశ్చర్యంలేదు. అంత అనుభూతి చెందాను. నా శరీరం పులకించి పోయింది. నా జన్మ ధన్యమైంది. సహస్రాధికంగా ప్రదర్శనలు ఇచ్చాను.... కాని ఈ పోటీలలో అనేక మంది ఉద్ధండులు పాల్గొన్నారు. నాకే ప్రథమ బహుమతి రావడం ..... అంతా నటరాజు అనుగ్రహం.

(అక్కడున్న నటరాజు బొమ్మకి నమస్కరిస్తాడు.)

ఒక్క విషయం.... సి.యం. గారు నన్ను సత్కరించే ముందు నన్ను ఒక డైలాగ్ చెప్పమన్నారు... ఆయన ఇంట్రెస్ట్‌కి జోహారు! ఆర్గనైజర్స్ మమల్ని వేషంలో ఉండే బహుమతులు అందుకోమన్నారు. మంచిదైంది... దుర్యోధనుడు డైలాగ్ చెప్పాను.

***"పాంచాలీ నీకు మేము పరిహాస భాజనులమైతిమా? ఒక మహారాణి మఱియొక మహారాజునకు చేయు మర్యాద యిదియా? ఒక ఆడుదానికింత సాహసమా? కాదు కాదు. ఆడుదానితో మమ్మవమానింప జేయుటకు పాండవ పంచకము పన్నిన వంచనావిధానమిది. దుర్భరావమానము. సోదరుడు జూదరియని చెప్పుకొనుటకే సిగ్గిలుచున్న మేము- వారి భార్య మర్యాద శూన్యయని కూడా చెప్పి కొనవలెనా?***

***ఆహ్వానితుడనని, అభిమానధనుడగు రాజరాజునని, తన పతులకే పతినైన భూపతినని, గౌరవించుట కూడా తెలియని మూర్ఖురాలా పాండవపత్ని దాసికన్న వాసితక్కువయైన? నామమాత్ర సాధ్వియా ద్రౌపది? ఊహించలేని మందమతియా పాంచాలి? చీని చీనాంబరధారణ మాత్రలబ్ధ మహారాజ్ఞీత్వగర్వితయా ఈ ఇంద్రప్రస్థపురాధీశ్వర పట్టమహిషి?***".

(శ్రీ పెమ్మరాజు వేణుగోపాల కృష్ణమూర్తి రచించిన "మయసభ" నుంచి గ్రహించబడినది.)

ప్రజలు చప్పట్లు కొట్టారు. సి.యం. గారు కూడా చప్పట్లు కొట్టారు. బాగుందని మెచ్చుకొన్నారు. ఆయన ఈ ఊళ్లో హాస్పటల్ శంకుస్థాపన కొచ్చినందున ఈ కార్యక్రమానికి పిలిచారు. అందుకే ఇది నా జీవితంలో మరుపురాని రోజు అంటున్నాను.

నా అన్నపూర్ణ చూడకపోవడం నాకు వెలితిగానే ఉంది. చాలా కాలం నుంచి దానికి ఆరోగ్యం బాగా లేదు. చాలా సార్లు ఆసుపత్రికి తీసుకు వెళ్ళాను. చాలా డబ్బు ఖర్చు చేశాను. నా భార్య అంటుండేది... "నా జబ్బు మన సంపాదనంతా తినేస్తోందండి. ఈ మాయదారి రోగంతో ఇల్లు గుల్లయిపోతోంది... నా బంగారు గాజులు, గొలుసు అమ్మేయడమే కాదు. మీ సంపాదన అంతా హారతి కర్పూరంలా హరించేస్తోంది..." అంటూ బాధ పడేది. ఇదిగో ఈ డబ్బు వచ్చిందిగా ... ఇంక అన్నపూర్ణకు పర్వాలేదు... మంచి వైద్యం చేయిస్తాను. పిల్లలు కలగలేదనే బాధ ఒకప్రక్క మానసికంగా కృంగిపోయేది... ఇప్పుడు రోగంతో శారీరకంగా బాధ అనుభవిస్తోంది. మనోవ్యథకు మందులేదు... రోగానికి అవసరమైన మందులు కొనడానాకి డబ్బు చాలడంలేదు. నా అన్నపూర్ణను నేను ఇక రక్షించుకొంటాను. ఈ డబ్బు వచ్చింది. అవసరమైతే తనకా పెట్టిన ఈ కొంప అమ్మేస్తాను. నా జీవిత భాగస్వామిని రక్షించుకొంటాను.

(సెల్ ఫోన్ రింగయ్యింది. ఆన్ చేశాడు.)

హలో... నేను యం.ధర్మరాజుని మాట్లాడుతున్నాను. ఎవరు? ... సుబ్బారావుగారూ? ...... ఏమిటి రాత్రిపూట ఫోన్ చేశారు?... అలాగా... ఈవేళ ప్రోగ్రాంకి మీరు వచ్చారా?.... అప్పుడే మాట్లాడకపోయారా?... అరె... కుదరకపోతే ఇంతరాత్రప్పుడా? ..... నేను ఇప్పుడు ఇంటికి వచ్చేశాను..... 'కురుక్షేత్రం'లో దుర్యోధనుడు పాత్ర నేను వెయ్యాలా....ప్రారంభంలో రెండు సీన్లూ వేస్తే చాలా?.... ఎప్పుడు?... రేపు వచ్చే ఆదివారమా? .... అలాగే.... ఎంతిస్తారు?.... సీనుకి వెయ్యిరూపాయిలా? ... లేదు ... పదిహేను వందలు చొప్పున మూడువేలు ఇవ్వండి...... అలా అయితేనే వేస్తాను. .... అలాగే .... రేపువచ్చే ఆదివారం సాయంత్రం 7 గం॥లకు ... సరే... రేపు ఫోన్ చేసి కన్ఫర్మ్ చేయండి.... సరే... థాంక్స్!

(సెల్ ఫోన్ ఆఫ్ చేశాడు.)

ఈ విషయంతెలిస్తే నా అన్నపూర్ణ చాలా ఆనందిస్తుంది. నా రేటు పెరిగింది. ఈ వచ్చే డబ్బు కూడా నా భార్యకే ఖర్చు చేస్తాను.

నేను కౌరవసభ సీన్లో దుర్యోధనుడుగా ఈ పద్యాలు పాడుతుంటే ఒన్స్‌మోర్ అంటూ అభిమానులు మళ్లీమళ్లీ ప్రతి పదర్శనలోను పాడించుకొంటుంటే .... నా ఆనందానికి అవదులు లేవు. కొన్ని ప్రదర్శనల్లో డబ్బులు కూడా చదివించేవారు.

"(చ.) *సమరము చేయరే బలముజాలిన! నల్వురుఁ జూచుచుండ బెం*
*డ్లము పెఱవారిచే గటకటం బడ జూచుచు నూరకుందురే!*
*మమతయు గొంకు మాన మవమానము సిగ్గును లేనివారి నె*
*య్యము తగునయ్య ! భూమిపతులందఱు నవ్వరటయ్య చేసినన్*

(శా.) *రాధేయుండను, నేను దమ్ములును సంగ్రామంబులో నిల్వనా*
*కాంధీశుం డరుదెంచుగా కెదుర శక్యంబే? వృథా భ్రాంతిగా*
*నీ ధర్మం బని కాన కేగుదురె పంద్రెండేండ్లు తేజోబల*
*ప్రాధాన్యంబు గలట్టి రాచకొడుకుల్ పౌరవ్యవంశాగ్రణీ!"*

(తిరుపతి వేకట కవులు రచించిన "పాండవోద్యోగము" నాటకము నుండి ఈ పద్యములు గ్రహించబడినవి.)

వేల ప్రదర్శనలు ఇచ్చాను. ఆంధ్రదేశంలో అనేక మంది అభిమానులు నాకు. ఒక ప్రదర్శనలో ఈ పద్యాలు మళ్లీ పాడమని అభిమానంతో తన దగ్గరున్న ఈ వాచీ నాకు (వాచీ చూస్తూ) బహూకరించాడు. అతని ప్రోత్సాహానికి జోహారు!

ఎన్నో సన్మానాలు... బహుమానాలూ... అవార్డులు... వారిచప్పట్లు... ఇవేగా కళాకారులకు కావలసినవి. పదికాలాలపాటు రంగస్థలంపై మనగలిగేది.

వ్యక్తిగా నిజ జీవితంలో పొందలేనిది. నటుడిగా రంగస్థలంలో పొందవచ్చును కదా! పాత్రగా ధనవంతుడుగా, రారాజుగా, మహారాజుగా, చివరికి దేవుడుగా కూడా నటుడు కాగలడు. పాత్ర ధరించే ప్రతి నటుని జీవితం - ధన్యం !!

రచయిత సృష్టి కర్త !

దర్శకుడు స్థితి కర్త !

నటుడు లయ కర్త !

ఎంత గొప్ప కళ ఈ నాటక కళ!

సరే... చాలా లేటు అయ్యింది.. నా శ్రీమతికి చూపించాలని వేషంతో వచ్చాను. ఆమె నిద్రపోతోంది. నా ఆనందాన్ని ఆమెతో పాలుపంచుకోవాలనుకున్నాను. నిరాశే

మిగిలింది. నిద్ర లేపటం భావ్యంకాదు. ఇక వేషం తీసివేస్తాను.

(కిరీటం, హారాలు, దుస్తులు ... తీస్తూ...)

చాలా సార్లు ఈ దుర్యోధనుడు వేషం కట్టవలసి వస్తోందని, స్వంతానికి ఈ దుస్తులు, ఆభరణాలు అన్నీ కొనేశాను. ఒకసారి పెట్టుబడి పెట్టేశాను. ఇక దుస్తులకు అద్దెలు ఖర్చులు లేకుండా పోయింది.

(వేషం తీసి వేసి, లుంగీ, లాల్చీ వేసుకొంటాడు. మీసాలు, తలవిగ్గు కూడా తీసివేస్తుంటాడు.)

నా బుద్ధి మయసభను వీడి వాస్తవంలోకి పూర్తిగా వచ్చేసింది. ఎంత విచిత్రం! ఆహార్యంలో రారాజును.... దుర్యోధన చక్రవర్తిని... ఇప్పుడు యం.ధర్మరాజుని ... సామాన్యున్ని.... రంగస్థల సామ్రాజ్యంలో నటుడే మకుటధారి కదా! ఎంత అద్భుతం! అందుకే నటనంటే నాకు ప్రాణం!

" తెర లేస్తే , పాత్ర జీవితమే ముఖ్యం!
కాకుంటే , నటుడి జీవితమే వ్యర్థం"
" యుద్ధంతో భూస్థలాన్ని జయించవచ్చో, లేదో, కాని,
అభినయంతో రంగస్థలాన్ని జయించ వచ్చును ! "

ఆ వేషాలికే కదా ప్రజలు నీరాజనాలు పలుకుతారు. గతంలో వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట రామయ్య .... ఎందరో మహానుభావులు ... దుర్యోధన పాత్ర పోషించి, మెప్పించి, చిర కీర్తినార్జించారు! తనువులు చాలించినా, ప్రజల హృదయాల్లో చోటు చేసుకున్నారు. చరిత్రపుస్తకాల్లో వాళ్ల పేర్లు అక్షరాల్లో పదిలంగా ఉన్నాయి. తరతరాల వారికి వారు ఆదర్శమూర్తులైయ్యారు. నేటి చరిత్రలో నా పేరు కూడా చోటు చేసు కొంటుందనే ఆశతో, నా జీవితాన్ని నాటక రంగానికి అంకితం చేశాను. ఆ కళామతల్లి ముద్దుబిడ్డనయ్యాను.

'కళాకారుడి'గా పుట్టటం అదృష్టం!
ప్రతి అమ్మ కడుపుని 'కళాకారుడు' పుట్టడు!
అమ్మకన్న ప్రతి బిడ్డా కళాకారుడు కాడు!
'కళాకారుడు' కళామతల్లి ముద్దుబిడ్డ !!!

అందుకే ' నటన ' అంటే - ప్రాణం!

"మనిషి" గా జీవితంలో నటిస్తూ  కలకాలం బ్రతికే కంటే -

"నటుడి" గా వేదికపై జీవించి కొద్దికాలం బ్రతికిన చాలు!! "

అనిపిస్తుంటుంది.

జీవితాంతం నటించి చావటం కంటే -

నాటకంలో జీవించి బ్రతకటం మేలు !!

నటించడం ఒక యోగం! కొందరికే ఆ అదృష్టం! నన్ను కన్న మా అమ్మ ధన్యజీవి ! ఈ లోకానికి ఓ గర్వించ దగ్గ కళాకారుణ్ణి అందించింది. అమ్మా.... నీ రుణం తీర్చుకోలేనమ్మా... ప్రతిదినం నిన్ను ఆరాధిస్తూనే ఉన్నాను.

" చేసుకున్నవారికి చేసుకున్నంత - ' **మహాదేవా** ' ! "

" వేసుకున్నవారికి వేసుకున్నంత <u>వేషం</u> - ' **నటరాజా** ' ! "

(నమస్కరిస్తాడు. మొహానికి నూనె రాసుకొని గుడ్డతో తుడిచి వేసుకుంటాడు.)

నరుడు  నిజ లోకంలో నలుసంత !

నటుడు నాటక లోకంలో కొండంత !

ఎంత విచిత్రం!

"మనిషిగా సంపాదించే లోకజ్ఞానం, అనుభవం కన్నా-

నటుడుగా సాధించే లోకజ్ఞానం, అనుభవం మిన్న!"

అనిపిస్తుంది నాకు.... సరే...

ఇప్పటికే చాలా టైం అయ్యింది. అన్నపూర్ణను లేపనా ... వద్దా...?

(గుమ్మం వద్దకు వెళ్లి, మనస్కరించక తిరిగి వచ్చేస్తాడు.)

అసలే దానికి ఆరోగ్యం బాగాలేదు... అనవసరంగా దాన్ని ఇబ్బంది పెట్టలేను.... ఇక్కడే ఈ గదిలోనే పడుకుంటాను. తెల్లవారిం తర్వాత ... అదే లేస్తుంది.  అప్పుడే ఈ విషయాలు చెప్తాను. ఆనందిస్తుందితీ డబ్బు వచ్చిన సంగతి కూడా చెప్పి తర్వాత ఆసుపత్రికి తీసుకొని వెళ్తాను.

(ఒక చాప వేసుకొని పడుకుంటాడు.)

సాధారణంగా ఈ మధ్య తలుపు వేయకుండానే పడుకునేదే.... ఏమిటి ఈ వేళ తలుపు వేసేసింది. మర్చిపోయి వేసేసిందా? ఏమిటి?

(పడుకున్న వాడు లేచి) అసలు... కిటికీ లోంచి చూస్తాను.

(నెమ్మదిగా కిటికీ తెరుస్తాడు. పరీక్షించి చూస్తాడు.)

అన్నపూర్ణా ...(పెద్దగా అరిచి... ఏడుస్తూ...) ఎంత పని చేశావు? అయ్యో ... ఫ్యాన్‌కి ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నావా... అన్నపూర్ణా... అయ్యో... (ఏడుపు) ఎందుకింత దారుణానికి వడిగట్టావు? నిన్ను అపురూపంగా చూసుకొంటున్నానే... నీకు ఏం లోటు చేశానని నన్ను ఒంటరి వాణ్ణి చేసి వెళ్ళి పోయావు...(ఏడుపు) నేను వైద్యం చేయించలేననుకున్నావా? (ఏడుపు) ఇదిగో డబ్బు.... అవసరమైతే ఇల్లు అమ్మేసన్నా నిన్ను కాపాడుకుందును... ఎందుకు ఈ పని చేశావు.. (ఏడుపు) నీకేం కష్టం వచ్చింది... అన్నపూర్ణా... (ఏడుపు) ...

నాకు ఇప్పుడు అర్థమౌతోంది... ఆ ... నీవు అప్పుడప్పుడూ నీ జబ్బుకి నీళ్ళలా డబ్బు ఖర్చు అయిపోతోందని భయపడి చావే పరిష్కారం అనుకున్నావా? ఎన్ని సార్లో ఖర్చులు గురించి చెప్పి బాధపడ్డావు... నీవు ఖర్చు చేయాలని దూబరాగా చేయడంలేదని, విధి రాత బట్టి జబ్బు వస్తే దానికి మనమెవరం బాధ్యులు కావని చెప్పేవాడిని.... (ఏడుపు). నేను ఖర్చు అవుతోందని ఎప్పుడూ అనలేదు... నీవెందుకు భయపడి ఇంత పని చేశావు? నీ జబ్బుకు ముగింపు చావే అనుకున్నావా? ఎంత పని చేశావు? అన్నపూర్ణా ... నీకు శుభవార్త చెప్పాలని ఆశపడ్డాను... కాని నాకు దుఃక్కాన్ని మిగిల్చి నా జీవితం చీకటిమయం చేసి వెళ్లిపోయావా? నాకు అన్యాయం చేసి పోయావా?

రంగస్థలం మీద చావు సీను తృప్తిగా చేసేవాడిని ... నిజమైన చావు ఎంత బాధాకరం. ఎంత హృదయవిదారకం.... (ఏడుపు)

(ఏడుపును ఆపుకొంటూ... సెల్ ఫోను చేశాడు.. ఏడుపు దిగ మింగుకొని...)

బావా... నేను .... అన్నపూర్ణకు బాగా లేదు ... సీరియస్ ... నువ్వు ఉన్నపళంగా వెంటనే రావాలి ..... నువ్వు ఐదు నిమిషాల్లో ఇక్కడ ఉండాలి... అవును అర్జెంటే ... సీరియస్ ... నువ్వు వచ్చిం తర్వాత అన్ని విషయాలు చెప్తాను. నువ్వు వెంటనే రా... తర్వాత మాట్లాడుకొందాం... సరేలే!...

(సెల్ ఫోన్ ఆఫ్ చేసి, దుఃక్కాన్ని ఆపుకోలేక పెద్దగా ఏడుస్తున్నాడు.)

(తెర పడింది.)

---

ది.28-07-2012

## ఓ పాత్ర సంభాషణం

**" వందేమాతరం "**

**ఎందరో మహానుభావులు !  అందరికీ వందనాలు !!**

తెలుగు నాటక రంగంలో ఏక పాత్రాభినయాలు, నాటికలు ఉన్నాయి.

ఈ రెంటిని కలిపి చేసిన ప్రయోగం ఇది.

ఏక పాత్రాభినయంలో వలే ఒకే పాత్ర మాట్లాడుతుంది.

కాని ఇందులో ఇంకా అనేక పాత్రలు ఉంటాయి.

కాకపోతే ఈ పాత్రలన్నీ మాట్లాడవు, కాని మూకాభినయం చేస్తాయి.

1) అప్పారావు, 2) పుల్లయ్య, 3) సింహాచలం, 4) సత్యనారాయణ మున్నగు కార్మికులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పాత్రలు ఉంటాయి. అవి మాట్లాడవు. కాని వాటి గురించి కథలో ప్రస్తావన వస్తుంది.

ఇంకా ఫొటోగ్రాఫర్, పోలీస్, ఇతర కార్మికుల పాత్రలు ఉంటాయి. అవి కూడా మాట్లాడవు. వాటి పనులు అవి చేస్తూనే ఉంటాయి. అంటే మూకాభినయం చేస్తాయి.

రిలే నిరాహార దీక్షల కోసం టెంట్ సెట్టింగ్‌గా వేయాలి.

లైటింగ్ ఉంటుంది. మైక్ ఉంటుంది. మ్యూజిక్ ఉంటుంది.

ప్రధాన పాత్ర శ్రీరాములు ప్రసంగమే ఇందులో ముఖ్యంగా ఉంటుంది కాబట్టి 'ఏక పాత్ర ప్రాసంగిక నాటిక' గా పేర్కొనడం జరిగింది.

మేనేజ్‌మెంట్ వేజిరివిజన్ ఇంప్లిమెంట్ చేయడంలేదు కాబట్టి కార్మికులు రాబట్టే ప్రయత్నాలు చేస్తారు. కార్మికులకు జీతాలు పెంచితేగాని జీవితాలు బాగుపడవు. నాటిక ముగింపులో క్లైమాక్స్‌లో శ్రీరాములుని పోలీసులు తీసుకుపోతారు.

కథ ఉంది. పాత్రలు ఉన్నాయి. ఆహార్యం ఉంది. మాటలు ఉన్నాయి. సెట్టింగ్ వుంది. లైటింగ్ ఉంది. మ్యూజిక్ వుంది. నాటిక లక్షణాలున్నాయి!

( లైటింగ్ ముఖ్యంగా ప్రధాన పాత్ర శ్రీరాములు మీద స్పాట్ లైట్స్‌తో ప్రొజెక్ట్ చేస్తే మంచిది. తక్కిన వేదిక మీద దీపాలను అవసరాన్ని బట్టి కాంతిమంతం చేయడం, కాంతిహీనం చేయడం డిమ్మర్స్ సహాయంతో చేయవచ్చును.)

ఈ ప్రయోగం కూడా నా చిరకాల వాంచ! నేను ప్రదర్శిచడానికి అవకాశం రాకపోయినా ఇతరులకోసం పుస్తక రూపంలో తీసుకొస్తున్నాను.

ఈ పుస్తకంలో ప్రస్తావించిన ప్రయోక్తలకు, సహకరించిన వ్యక్తులకు నా కృతజ్ఞతలు.

**సర్వేజనః సుఖినోభవంతు !  జైహింద్ !!!**  **కొత్తపల్లి బంగార రాజు**

అంకితం - బళ్లారి రాఘవకు భక్తితో -



తెలుగులో తొలి ప్రయోగం

# యూనియన్ లీడర్

(ఏక పాత్ర ప్రాసంగిక నాటిక)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )

64 ఆ

## నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

---

# యూనియన్ లీడర్

(ఏక పాత్ర ప్రాసంగిక నాటిక)

---

(తెర లేచింది.)

(సమయం : సాయంకాలము.

స్థలం : అది రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరము.

ఆ టెంట్ లో నలుగురు పూలదండలు వేసుకొని కూర్చున్నారు. వారి పేర్లు - 1) అప్పారావు, 2) పుల్లయ్య, 3) సింహాచలం, 4) సత్యనారాయణ. దిన పత్రికలు కొన్ని శిబిరంలో పడివున్నాయి.

ఆ షామియానాలో క్రింద నేల మీద క్లాత్ వేసి వుంది. సుఖంగా ఆసీనులు కావడానికి పరుపులు వేసి ఉన్నాయి. దిండులు కూడా ఉన్నాయి. "కార్మిక సమాఖ్య" అని పై లైన్‌లోను, క్రింది లైన్‌లో "భారత్ హెవీ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్" (బి.హెచ్.ఇ.సి.ఎల్.) అని బేనర్ కట్టి వుంది. "రిలే నిరాహార దీక్షాశిభిరము" అని మరో బేనర్ రాసివుంది.

టెంట్‌లో కుడి ప్రక్క, స్టాండ్ మైక్ వద్ద యూనియన్ ప్రెసిడెంట్, శ్రీరాములు నిలబడి కార్మికులను ఉద్ధేశించి మాట్లాడుతున్నాడు. చేతిలో కాగితాలున్నాయి. టెంట్ స్టేజీకి ఎదురుగా ప్రేక్షక స్థానాల్లో కార్మికులు ఉన్నారని భావించాలి.)

---

**శ్రీరాములు** : కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ! ("వర్ధిల్లాలి"- జనం గోష).

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ! ("వర్ధిల్లాలి"- జనం గోష).

తోటి కార్మిక సోదరులందరికీ నమస్కారములు !

మనం నెల రోజుల నుంచి ఈ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామ్.... కార్మిక సోదరులు ఎందరో ఉత్సాహంగా ముందుకు వచ్చి ఈ దీక్షలో పాల్గొని మద్దతు ఇస్తున్నారు. అందరికీ హృదయ పూర్వక నమస్కారములు. మీ అందరి సహకారం ఇలానే ఇక ముందు కూడా ఉంటుందని ఆశిస్తున్నాను.

(ఫొటోగ్రాఫర్ తిరగటం, ఫొటోలు తీయడం జరుగుతుంటుంది.)

మన "భారత్ హెవీ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్" (బి.హెచ్.ఇ.సి.ఎల్.) యాజమాన్యంతో మన వర్కర్స్‌యూనియన్ "కార్మిక సమాఖ్య" ఈ మధ్య మూడుసార్లు మన మేనేజిమెంట్‌తో చర్చలు జరిపింది. మేనేజిమెంట్ వైఖరిలో ఏమాత్రం మార్పు రాలేదు. వారు పట్టిన కుందేటికి మూడుకాళ్లే అన్నట్లు ఉంది. ఏవో చిన్న చిన్నబెనిఫిట్స్ ఇస్తానంటున్నారు. ఏవో కుక్క బిస్కట్లు వేస్తున్నట్లు వేస్తున్నారు. అసలు ప్రధానమైన వేజ్ రివిజన్ చేయడానికి అంగీకరించడంలేదు. ఇంకా టైమ్ పడుతుందనిఅంటున్నారు.

రాష్ట్రంలో కొన్ని కంపెనీలకు వేజ్‌రివిజన్ చేశారు. మనకి ఇంకా ఇంప్లిమెంట్ చేయక పోవడం ధారుణం. అన్యాయం. మన నిరసన అనేక విధాలుగా తెలియజేశాం... మనందరం నల్ల బ్యాడ్జీలు ధరించాం. కార్మికులందరితో ప్రొసిషన్ నిర్వహించాం. 'మిస్ ఎ మీల్' ద్వారా కార్మికులంతా ఓ రోజున భోజనాలు చేయడం మానేశాం. రిలే నిరాహార దీక్షలు చేస్తున్నాం. అయినా మేనేజిమెంట్‌కి బుద్ధిరావడం లేదు. మన బాధలు వాళ్లు పట్టించు కోవడం లేదు.

మన కార్మికులంతా చాలీ చాలని జీతాలతో సతమతమౌతున్నారు. దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారు. నేను గమనించిన కొన్ని విషయాలు మీకు మనవి చేస్తాను.

మన కోలనీలో షాపింగ్ సెంటర్‌కి ఒక రోజున నేను వెళ్లినప్పుడు... "అన్నా... శ్రీరాములన్నా..." అని ఒకామె నా వెనుక నుంచి పిలిచింది. ఆమె ఎవరో నాకు అంతకు ముందు తెలియదు. ఆమె దీక్షలో కూర్చున్న మన అప్పారావు గారి భార్యఅని పరిచయం చేసుకున్నారు. ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యులకు అందుబాటులో లేవని, ఇదివరలో నెలరోజులకు సరుకులు వచ్చే డబ్బుతో ఇప్పుడు కేవలం పదిరోజులకు సరిపడేటట్లు వస్తున్నాయని, కొన్ని రోజులు పస్తులుండవలసి వస్తోందని, జీవన విధానం అస్తవ్యస్తం అయిపోయిందని గోడు వెలిబుచ్చి, వేజ్ రివిజన్ ఏమైనా సాధించి పెట్టు అన్నా అన్నారు. నా బుర్ర తిరిగిపోయింది. ఆమె డైరెక్ట్‌గా నన్ను అడగడంతో మొదట నేను ఆశ్చర్యపోయాను. తర్వాత మన కార్మిక కుటుంబాలు ఎన్ని కష్టాలు అనుభవిస్తున్నాయో అర్థమైంది. అలాగే నమ్మా ... నేను తప్పకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చాను.

తర్వాత కొన్ని రోజులకు ఒక ముసలాయన, నేను యూనియన్ ఆఫీసులో కూర్చొని వుండగా వచ్చారు. నన్ను కలిశారు. ఆయన మాటల్ని బట్టి ఇక్కడున్న మన పుల్లయ్యగారి తండ్రి అని తెలుసుకున్నాను. కళ్ల నీళ్లు పెట్టుకొన్నారు. అబ్బాయి జీతం చాలడం లేదని, సంసారం గడవడానికి అనేక అప్పులు చేశారని, జీతాలు పెంచకపోతే కార్మిక సంసారాలు కష్టాలుపాలై, దుర్భరపరిస్థితులు ఏర్పడతాయని నా చేతులు పట్టుకొన్నారు. జీతాలు పెంచే ప్రయత్నం తప్పక చేస్తామని బెంగపెట్టుకోవద్దని సముదాయించాను. ఆయన తృప్తిగా వెళ్లిపోయారు.

మన యూనియన్ నాయకులం అందరం వెళ్లి మేనేజిమెంట్‌ని గట్టిగా అడుగుతున్నాం. వారిని ఎంత కన్విన్స్ చేయడానికి ప్రయత్నించినా 'ససేమిరా' అంటున్నారు. మన మాటలను వారు పెడచెవిని పెడుతున్నారు. ఏవో వసతులు మెరుగు చేస్తామని, కన్వేయన్స్ అదే ట్రాన్స్‌పోర్ట్ విషయంలో అలవెన్స్ పెంచుతామని, మన యూనిఫార్మ్ వాషింగ్ అలవెన్స్ పెంచుతామని, ఏవోఏవో చెప్తున్నారు. అసలు విషయం వేజ్‌రివిజన్ - బేసిక్ ప్లస్ డి.ఎ. గురించి ఇంకా టైమ్ కావాలంటున్నారు. మనం అడుగుతున్నది ఇవ్వడానికి ఒప్పుకోవడంలేదు. ఇంకా నెగోషియేషన్ జరుగుతూనే ఉన్నాయి. కంపెనీ నష్టాల్లో వున్నట్లు వారి బాధలు చెప్తున్నారు. గంటలు తరబడి చర్చలు జరిపినా ఫలితం లేకపోతోంది. అందుకే రిలే నిరాహార దీక్షలు మొదలు పెట్టాం. ఇంకా మేనేజిమెంట్‌కి స్పందన కలగలేదు.

(ఎవరో మంచినీళ్లు తెచ్చి శ్రీరాములకు ఇస్తారు. త్రాగుతాడు.)

మన సింహాచలం ఇదివరలో నన్ను కలసినప్పుడు వాళ్ల కుటుంబం వ్యవహారాలు చెప్పారు. పిల్లల ఉన్నత చదువులకు ఫీజులు కట్టడం భారమైందని, వర్కర్స్ పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు చదవడానికి నోచుకోలేదా అని ఆవేధన చెందారు. ఉన్నత వర్గాలు, ఆఫీసర్లపిల్లలే ఉన్నత చదువులకు అర్హు లా? అని ప్రశ్నించారు. వాళ్ల అబ్బాయి స్టేట్ ఫస్ట్ రేంక్ లో వచ్చాడు. అంత బాగా చదివే కుర్రవాణ్ణి సింహాచలం చదివించలేని నిశ్సహాయ స్థితిలో ఉన్నారని, జీతాలు పెంచకపోతే చదివించడం చాలా కష్టమని చెప్పారు. అవును మన జీవితాలు అన్నీ మన జీతాలతోనే ముడిపడి వున్నాయి.

ఇక మన సత్యనారాయణ గురించి మీకు తెలుసు. మన యూనియన్ కార్యవర్గ సభ్యుడుగా మేనేజిమెంట్‌తో ఎప్పుడు చర్చలు జరిపినా వచ్చి గట్టిగా వాదిస్తున్నారు.

మన కార్మికుల ఐక్యత కోసం ఎంతగానో కృషిచేస్తున్నారు.

మనకు మద్దతు కావాలని ఇక్కడ నిర్వహించే సభలకు కాంగ్రెస్ నాయకుల్ని, కమ్యూనిస్ట్ నాయకుల్ని, బి.జె.పి నాయకుల్ని, అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకుల్ని పిలిచాము. వారు ప్రసంగాలు చేశారు. హామీలు ఇచ్చారు. ప్రత్యేకంగా మేనేజిమెంట్ వారిని కలసి కూడా చెప్పారు. వారందరికీ ధన్యవాదములు. వారి మద్ధతు చివరి వరకూ వుంటుందని ఆశిస్తున్నానను.

(ఓ కార్మికుడు అక్కడ కరపత్రాలు (ఫామ్ప్లెట్స్) వేదిక మీద పంచాడు.)

ఈ కరపత్రాలు మన కార్మికులందరికీ అందాలి. రేపటి నుంచి నేను నిరవదిక నిరాహారదీక్షకు పూనుకొంటున్నాను. మన కార్మికుల అందరి మద్దతూ ఉంటుందని తలస్తున్నాను. నన్ను మన కార్మిక సమాఖ్య అధ్యక్షునిగా పెట్టినందుకు నా బాధ్యతగా చివరి అస్త్రంగా ఈ హంగర్ స్ట్రైక్ చేస్తున్నాను. మేనేజిమెంట్కి ఇదివరలో మెమొరాండమ్ కార్మికులంతా ప్రొసిషన్లో వెళ్లి ఇచ్చాం. ఇప్పుడు ఈ విషయం నోటీస్ కూడా ఇచ్చాం. మేనేజిమెంట్ దిగి వచ్చేవరకూ నేను ఈ దీక్ష మానను. మన కార్మికులు రోజూ చస్తూ బ్రతికే కంటే, తాడో పేడో తేల్చుకోవడం మంచిది. మన కార్మికుల బ్రతుకులు బాగు పడతాయంటే నా ప్రాణం పోయినా పర్వాలేదు. మన కార్మిక సోదరుల జీవితాల్లో వెలుగులు చిమ్మాలంటే, జీతాలు పెంచవలసిందే.

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ! ("వర్ధిల్లాలి"- జనం గోష).

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ! ("వర్ధిల్లాలి"- జనం గోష).

మనం రేపటి నుంచి స్ట్రైక్ చేస్తున్నాం. ఎవరూ పనిలోకి వెళ్లకూడదు. వ్యక్తిగతంగా ఎంత నష్టపోయినా వేజిరివిజన్ జరిగేవరకూ స్ట్రైక్ మానవద్దు. మన వ్యక్తిగత స్వలాభాలకోసం డ్యూటీకి వెళ్తే చివరికి నష్టపోయేది మనమందరం అని గుర్తుంచుకోండి. దయచేసి మన కార్మిక సోదరులమందరం అర్థం చేసుకొని మన ఆశయాన్ని సాధించాలి. అంతవరకూ సమ్మె విరమించ వద్దు. ప్రతి ఒక్కరూ ఈ సమ్మెలో పాల్గొనాలి ... మరో గత్యంతరంలేదు. అన్ని విధాలా ప్రయత్నించాం... ముఖాముఖీగా చర్చలు జరిపాం.... తగిన సమయం ఇచ్చాం.... ఇక మన సహనాన్ని పరీక్షిస్తే ఊరుకునేది లేదు.... తగిన బుద్ధిచెబుదాం... కార్మికలోకం కన్నెర్ర చేస్తే ఎంతటి మేనేజిమెంట్ అయినా దిగి రావలసిందే.... మన బంగారు భవిష్యత్ కోసం పోరాటం తప్పదు.

(ఎవరో ఒకతను వచ్చి శ్రీరాములు చెవులో ఏదో చెప్తాడు.)

ఇంకో విషయం ఈ వేళ మధ్యాహ్నం కాంటీన్ వద్ద రోజూ చేసినట్లు మన కార్మికులు జీతాలు పెంచాలని నినాధాలు చేస్తుంటే, పెర్సనల్ ఆఫీసర్ అటు వెళ్తూ "కుక్కల్లా అలా అరుస్తారెందుకు" అన్నాడట. మనం కుక్కలమా? అని అడుగుతున్నాను. మనల్ని కుక్కలంటే పడాల్సిందేనా? అని అడుగుతున్నాను. మన శక్తి మనం నిరూపించుకోవాలి. అతను ముందుగా ఈ దీక్షా శిభిరానికి వచ్చి క్షమాపన చెప్పాలి.

(అందరూ "క్షమాపన చెప్పాలి" నినాదాలు చేశారు.)

(ఇంతలో ఒక పోలీసు వచ్చి, మైక్ వద్ద ఉన్న శ్రీరాములకు కాగితం ఇస్తాడు. శ్రీరాములు కాగితం చదువుతాడు. వ్యాన్ హారన్.....)

అదిగో పోలీస్ వ్యాన్ వచ్చింది. నన్ను ఎస్.ఐ. గారు పిలిచారు. పెర్మిషన్ లేకుండా చేస్తున్నామని ఎక్స్‌ప్లనేషన్ కోసం స్టేషన్‌కి తీసుకెళ్తారట.

సరే! నేను దేనికీ భయపడేది లేదు. మనం రేపటి నుంచి సమ్మె చేస్తున్నాం... అంతే.... నేను నిరాహార దీక్షకు కూర్చుంటున్నాను. మరో ఆలోచన లేదు. నేను ఎన్ని అడ్డంకులు వచ్చినా మానను.

మనకు పోలీసోల్ల సంగతి తెలుసు. నైస్‌గా చెప్పి తీసుకెళ్లి అరెస్ట్ చేసినా చేయవచ్చును. ఆశ్చర్యపోనక్కరలేదు. అయినా నేను అక్కడైనా హంగర్ స్ట్రైక్ చేస్తాను. మీరంతా సమ్మె మాత్రం చేయడం మానవద్దు.

(పోలీసుతో) పదండి.

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ! ("వర్ధిల్లాలి"- జనం గోష).

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ! ("వర్ధిల్లాలి"- జనం గోష).

(శ్రీరాములు పోలీసుతో వెళ్తుండగా దీక్షలో ఉన్న వాళ్లు లేచి నిలబడతారు. తక్కినవారు శ్రీరాములు వెంట వేదిక దిగి ప్రేక్షకులలోంచే వెళ్తారు.)

(టెంట్‌లో సినీమా పాటను వినిపిస్తాడు. అది కార్మికలోకానికి చెందిన పాట.)

(తెర)

---

ది.28-07-2012

## శిల్పమే ప్రధానం!

" వందేమాతరం "

ఎందరో మహానుభావులు ! అందరికీ వందనాలు !!

ఇది 1980 వ దశకంలో 'ఏకోనారాయణ' ఏకపాత్ర నాటికను సృష్టించినప్పుడు అనేక ఏకపాత్రాభినయాల సమాహారంగా రాయాలని తలపెట్టాను. 'ఏకోనారాయణ' లో అనేక పాత్రలున్నా ఒక పాత్ర మాత్రమే రంగస్థలం మీద కనిపిస్తుంటుంది.

'సత్' లో అనేక పాత్రలున్నా ఏ సమయంలోనైనా రంగస్థలం మీద ఒక్కొక్క పాత్ర మాత్రమే కనిపిస్తూ ఉంటుంది. ఏక కాలంలో ఏక పాత్ర మాత్రమే దర్శనమౌతూ ఉంటుంది. ఈ నాటికలో శిల్పం అది. ఉదాహరణగా కవిసమ్మేళనంలో ఒక్కొక్క కవి వేదక వద్దకు వెళ్లి వారి కవితలను చదువుతారు. దీన్ని మనం 'స్వీయ కవితా పఠనము' అంటాం. ఈ నాటికలో ఒక్కొక్కరే వెళ్లి నటించి వచ్చేస్తుంటారు కాబట్టి 'స్వీయ నటనా నాటిక' గా పేర్కొన్నాను.

ఏ కథాంశం నేను తీసుకున్నా ప్రయోగ పద్ధతిలో చూపించాలనుకొంటాను.

కథ ఏమి చెబుతున్నాము అనే దాని కన్నా, ఎలా చెబుతున్నామన్న దానికే నేను ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటాను. అంటే శిల్పానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తాను.

తెలుగు నాటకరంగం ఎక్కువగా డ్రాయింగ్ రూం సెట్‌లలోనే నాటకాలను ప్రదర్శించడం వల్ల మొనాటనస్‌గా ఉంటోంది. బోర్డమ్ ఫీలౌతుంటాము. అది పోవాలంటే నూతనత్వం కావాలి... నాటకరంగంలో ప్రయోగాలు రావాలి.... అందుకే భిన్నంగా ఉండాలని నాటక కర్తగా ప్రయత్నిస్తున్నాను. దర్శకుడిగా ప్రయోగాలు చేశాను.

అన్ని ప్రయోగాలూ పరిషత్ పోటీ నాటకాలకు తగవు. తెలుగు నాటక రంగంలో ఎక్కువ అవకాశములు లభించేది ఒక్క పోటీ నాటకరంగంలోనే.... అందుచేత ప్రయోగాలు రాసినా ప్రదర్శనలకు నోచుకోక పోవచ్చును. అందుకే నాటక కర్తలు ప్రయోగాలు రాయడం లేదు. కాని చాలా మంది రచయితలు ఆ పరిధిలోనే కొంత ప్రయోగం చేయడానికి ప్రయత్నించారు... ప్రయత్నిస్తున్నారు. అది సృష్టికర్తకు నిబంధనల సంకెళ్లు వేసినట్లే!

అయినా ప్రయోగం రాయడం చాలా కష్టం .... పరిశోధన చేయగలగాలి.... అంతకు ముందు లేనిది సృష్టించాలి! అందుకే కష్టం!

సత్ (స్వీయ నటనా నాటిక), మాయామయము (దృశ్యంలో నటుడు లేని నాటిక) ప్రయోగాలు రాసినట్లు మొట్టమొదటిసారిగా 2002 అమెరికా తెలుగు మహా సభల్లో ప్రకటించాను. తర్వాత నా పుస్తకాల వెనుక పేజీలో కూడా తెలియ పర్చాను.

ఈ పుస్తకంలో ప్రస్తావించిన ప్రయోక్తలకు, సహకరించిన వ్యక్తులకు నా కృతజ్ఞతలు.

సర్వేజనః సుఖినోభవంతు ! జైహింద్ !!! కొత్తపల్లి బంగార రాజు

అంకితం - అల్లూరికి భక్తితో -



తెలుగులో తొలి ప్రయోగం

# సత్

(స్వీయ నటనా నాటిక)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )

64 ఇ

## నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

03) తెలుగులో తొలిప్రయోగం !

# సత్

(స్వీయ నటనా నాటిక)

---

(మతసామరస్యం కథాంశంతో వ్రాయబడిన నాటిక ఇది. కథానుగుణంగా రంగస్థలంపై ఒకపాత్ర మరో పాత్రని కలవని పరిస్థితులు, అంటే రంగస్థలంపై ఒకే పాత్ర నటిస్తూ ఉంటుంది. ఇతర పాత్రలతో కలవనందున కలసి నటించే అవకాశం లేదు. సమూహిక నటనకు తావులేదు. నటుడు తన పాత్రను తనే నటిస్తూ కనిపిస్తాడు.)

---

1) భర్త - రఫీ - ముస్లిం
2) భార్య - అలివేలు - హిందువు
3) కొడుకు - రాం రహీమ్ - మతం ?
4) పాలవాడు - - క్రీస్టియన్
5) ఆటోవాలా - - సిక్కు
6) పేపర్ బాయ్- - అనాథ
7) రషీద్ - - ముస్లిం
8) మౌలానా - - ముస్లిం
9) సుబ్బారావు - - హిందువు

---

(తెర తొలగింది.)

(కాలం : ఉదయం. వర్తమాన కాలం.

స్థలం : రఫీ, అలివేలు భార్యాభర్తలు. వారి ఇంట్లో డ్రాయింగ్ రూం.

డ్రాయింగ్ రూం ఎడమ ప్రక్క ఓ గుమ్మం ఉంది, బైటకు వీధిలోకి దారి. కుడి ప్రక్క గుమ్మం, వంట గదిలోకి దారి. ఎగువ మధ్యన రెండు గుమ్మాలు, పడక గదిలోకి దార్లు. కుడి ప్రక్క గది, బెడ్ రూం. ఎడమ ప్రక్కగది, స్టడీ రూం.) ----------------------------

(రఫీ కుడి గదిలోంచి లుంగీ, బనియను ధరించి, డ్రాయింగ్ రూం లోకి వస్తాడు. నమాజు చేస్తాడు. మళ్లీ కుడి గదిలోకి వెళ్తాడు.) ----------------------------------------

---

(రాం రహీం, బాలుడు, టవలు కట్టుకొని, ఎడమగదిలోంచి వస్తాడు. కొంత సేపు నమాజు చేసి, తర్వాత ఎడమ దిగువలోని దేవుని మందిరం ముందు ప్రార్థన చేసి, ఎడమ గదిలోకి వెళ్ళిపోతాడు.) ------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

(అలివేలు డ్రాయింగ్ రూంలో ఎడమ ప్రక్క దిగువ భాగంలో దేవుని మందిరం ఎదుట కూర్చొని ప్రార్థన చేస్తుంటుంది.)

**అలివేలు** : శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్న వదనం ధ్యాయే త్సర్వవిఘ్నోప శాంతయే ॥

**రాంరహీం**: (స్టడీ రూం లోపల నుంచి-" అమ్మా! నా తెలుగు పుస్తకం ఎక్కడ పెట్టావు?")

**అలివేలు** : (పూజ చేసుకుంటూనే) టేబుల్ ప్రక్కన పెట్టె మీద ఉంది. నిన్న నీవు చదివి అక్కడ పెట్టావు కదా? చూడు.
విష్ణుంజిష్ణుం మహా విష్ణుం ప్రభవిష్ణుం ।
అనేక రూపదైత్యాన్తం నమామి పురుషోత్తమ్ ॥

**రఫీ** : (బెడ్ రూం లోంచి-" శ్రీమతిగారూ.. నా సాక్స్ ఎక్కడ పెట్టారు?")

**అలివేలు** : అబ్బా నన్ను పూజ చేసుకోనివ్వరు కదా?

**రఫీ** : (బెడ్ రూం లోంచి-" నేను ఈ రోజు తొందరగా ఆఫీసుకు వెళ్లాలి.")

**అలివేలు** : సరే.. నిన్న ఉతికి, మంచం క్రింద పీఠ మీద ఆరవేశాను, చూడండి.

**రఫీ** : (బెడ్ రూం లోంచి-"సరేలే... నీ పూజ కానియ్యి. కనిపించిందిలే....")

**అలివేలు** : శ్రీరామ రామరామేతి రామేరామే మనోరమే ।
సహస్ర నామ తత్తుల్యం రామనామ వరాననే ॥
(పూజ కానిచ్చి, వంట గదిలోకి కుడి గుమ్మంలోంచి వెళ్తుంది.)

--------------------------------------------------------------------------------

**పేపర్ బాయ్**: (ఎడమ గమ్మంలోంచి బైటనుంచి వచ్చి) అమ్మా... పేపర్ ... (సోఫాలోకి విసిరాడు.) అమ్మా బిల్లు ఇస్తారా?

**అలివేలు** : (కిచన్ లోంచి-"రేపు ఆదివారం తీసుకో... ఈ వేళ బిజీగా ఉన్నాను.")

**పేపర్ బాయ్**: అమ్మా ... బైట చాలా హడావిడాగా వుంది. పోలీసులు చాలా మంది ఉన్నారు. హిందువులకీ, ముస్లిములకీ కొట్లాటలు అవుతున్నాయట.. 144 సెక్షన్ పెట్టారట!

**అలివేలు** : జాగ్రత్త నాయనా... ఆ గొడవల్లోకి వెళ్లకు.. నీ పనేదో నువ్వు చూసుకో...

**పేపర్ బాయ్**: అలాగేనమ్మా... వస్తా... (బైటకు ఎడమ ద్వారంలోంచి వెళ్తాడు)

--------------------------------------------------------------------------------

**రాంరహీం**: (స్కూల్ డ్రస్‌లో టై కట్టుకొని, బూట్లు వేసుకొని, బ్యాగ్ భుజాన తగిలించుకుని, రెడీ అవుతూ డ్రాయింగ్ రూం లోకి వస్తాడు.) అమ్మా...నేను రెడీ...నా కేరేజీ...

**అలివేలు** : (లోపలి నుంచి- "బాబూ రాం .. ఇలా రా... నాకు కాస్త సహాయం చెయ్యి..")

**రాంరహీం**: అలాగే అమ్మా ... (వంట గదిలోకి కుడి ప్రక్క గుమ్మం లోంచి వెళ్తాడు.)

**అలివేలు** : (లోపల నుంచి - "ఆ రెండు కేరేజీలూ ఇలా ఇయ్యి.")

**రాంరహీం**: (లోపల నుంచి - "అమ్మా నాకు ఎక్కువ అన్నం వద్దు ఈ వేళ. మధ్యాహ్నం తొందరగా స్కూలు అయిపోతుంది. తొందరగా వచ్చేస్తాను.")

**అలివేలు** : (లోపల నుంచి - "ఆటో వాలాకి చెప్పు... మర్చిపోకు.")

**రాంరహీం**: (లోపల - "అలాగే....అమ్మా....")

**రఫీ** : (లోపల నుంచి బైటకు డ్రాయింగ్ రూంలోకి వస్తూ) శ్రీమతిగారూ... నా కేరేజీ అయిపోతే... నేను తొందరగా బైలు దేరతాను. (ఎడమ మధ్యలో ఉన్న టీ పాయ్ దగ్గర సోఫాలో కూర్చొంటాడు. న్యూస్ పేపర్ చూస్తుంటాడు. సెల్ ఫోను రింగ్ అయ్యింది.) హలో.... హలో...

---

**సుబ్బారావు**: (సెల్ ఫోన్‌లో " నేను సుబ్బారావునండీ... మీ కోసం బస్ స్టాప్‌లో వెయిటింగ్.. రఫీ గారూ... తొందరగా రమన్నారు కదా?")

**రఫీ** : (సెల్ ఫోన్‌లో) ఆ ... సుబ్బారావుగారూ... నేనూ రెడీగానే ఉన్నా... బయలు దేరిపోతున్నాను. ఐదు నిమిషాల్లో వచ్చేస్తాను. కేరేజీ రెడీ అవుతోంది.

**సుబ్బారావు**: (సెల్ ఫోన్‌లో " మీ పని హాయిగా వుంది... మీది లవ్ మేరేజీ... అన్నీ మేడమ్ సమకూర్చుతారు. ఏవి కావలిస్తే అవి వండిపెడతారు. అదృష్టవంతులు. నాది స్వయంపాకం. మా ఆవిడ అలిగి పుట్టింటికి పోయింది. వంట తప్పడంలేదు. అయినా నేను ముందుగానే రెడీ అయి వచ్చేశాను.")

**రఫీ** : (సెల్ ఫోన్‌లో) గుడ్... వెరిగుడ్... సుబ్బారావుగారూ... మీ సిన్సియారిటీ నాకు తెలుసు. మీరు డ్యూటీలో కూడా అంతే కదా!

**సుబ్బారావు**: (సెల్ ఫోన్‌లో "థ్యాంక్యూ.. ఫర్ యువర్ కాంప్లిమెంట్.. వీధుల్లో చాలా మంది పోలీసులు మోహరించి ఉన్నారు. అల్లర్లు మోలా చెక్కింగ్ ఎక్కువగా ఉంది. ఈ మత కల్లోలాలు అంతం అయ్యేది ఎప్పుడో? మీ అంత బ్రాడ్ సెన్స్ ప్రజల్లో ఎప్పుడు వస్తుందో గాని ... అప్పటి వరకూ ప్రజలు అనుభవించ వలసిందే! మీది ఇంటర్ రిలీజియన్ మేరేజ్... మీరు ఇంట్లో హాయిగా కాపురం చేసుకుంటున్నారు. నేను హిందువు, మీరు ముస్లిం. మనం కలసి హాయిగా ఆఫీసులో పని చేసుకోవటం లేదూ? సరే లెండి. తొందరగా వచ్చేయండి... నేను వెయిట్ చేస్తాను.")

**రఫీ** : (సెల్ ఫోన్‌లో) పేపర్లో కూడా ఆ న్యూసే చూస్తున్నాను. ఓ.కే. ... వచ్చేస్తా.. (సెల్ ఫోన్ కట్టేశాడు. న్యూస్ పేపర్ చూస్తూ...) శ్రీమతిగారూ... రెడీ యేనా?

---

**అలివేలు** : రెడీ... మీరు స్కూటర్ తీసుకోండి. వచ్చేస్తున్నా.... రహీం... టా..టా... వస్తా....
(అంటూ బైటకు ఎడమ ద్వారంలోంచి వెళ్తాడు.)

**రాంరహీం**: (లోపలి నుంచి వచ్చి, బైట గుమ్మం వద్దకు వెళ్లి ) డాడీ.... టా...టా..... నా స్కేల్ పోయింది. ఆఫీసు నుంచి వచ్చేటప్పుడు కొత్తది కొనుక్కునిరండి.

**రఫీ** : (బైట నుంచి-" అలాగే")

**రాంరహీం**: (తిరిగి వస్తాడు. వంట గదిలోకి వెళ్తాడు.)

**అలివేలు** : (వంట గదిలోంచి వస్తూ) బాబూ రాం ... ఇప్పుడే వచ్చేస్తాను. డాడీకి కేరేజీ ఇచ్చి పంపించి వస్తాను. (కేరేజీ తీసుకొని హడావిడిగా ముందు గుమ్మంలోకి వెళ్తుంది. కేరేజీ ఇచ్చేసి తిరిగి వచ్చి, వంటగదిలోకి వెళ్తుంది.)

**రాంరహీం**: (లోపల నుంచి - "అమ్మా ఆమ్లెట్ బాగా వేగిపోయింది.")

**అలివేలు** : (లోపల నుంచి - "అరె... రే.... స్టవ్ కట్టేయి..")

---

**ఆటోవాలా**: (బైట నుంచి లోపలికి వచ్చి) హారన్ కొడుతున్నాను వినబడటంలేదా అమ్మగారూ! బాబుని తొందరగా పంపండి ... పోలీసులు చెక్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే లేటు అయ్యింది.

**అలివేలు** : (లోపల నుంచి - " వచ్చేస్తున్నాడు .. నువ్వు పదవయ్యా")

**ఆటోవాలా**: అసలు స్కూల్ ఉంటుందో లేదో? సెలవ ఇస్తారను కొంటున్నారు.

**అలివేలు** : (లోపల నుంచి - "ఇస్తే .. జాగ్రత్తగా తీసుకొచ్చేయి. అయినా ఇంతవరకూ హాలీ డే ఎనౌన్స్ చేయలేదు. నువ్వు బయలు దేరు వచ్చేస్తున్నాడు.)

**ఆటోవాలా**: హారన్ వేసినా రాలేదని నేను వచ్చాను. సరే తొందరగా బాబును పంపండి. బైట గొడవులుగా ఉన్నాయి. నేను సిక్కుని. నాకు పర్వాలేదు. (బైటకు వెళ్తాడు.)

**అలివేలు** : (లోపల నుంచి -"రాం ... ముందు నువ్వు బయలు దేరు. నేను చేయి కడుక్కుని వస్తాను.")

**రాంరహీం**: (వంట గది లోపలి నుంచి వచ్చి, బైట గుమ్మం లోంచి వెళ్లాడు.)
అమ్మా.. టా..టా...

**అలివేలు** : (లోపలి నుంచి చేయి తుడుచుకుంటూ వచ్చి, బైట గుమ్మం దగ్గరకు వెళ్తుంది.) రాం.. టా...టా..... (వెనుతిరిగి వచ్చింది. కుడి మధ్యలో ఉన్న డైనింగ్ టేబుల్ వద్ద కూర్చొంది. టిఫిన్ వడ్డించుకుని, తింటుంటుంది. సెల్ ఫోన్ రింగయ్యింది.) హాలో...

**రఫీ** : (సెల్ ఫోన్‌లో " హాలో... నేను... బైట పోలీసులు నిఘా ఎక్కువగా ఉంది. నువ్వు బైట షాపింగ్‌కు వెళ్లకు... ఏమైనా కావలిస్తే నాకు ఫోను చెయ్యి. నేను ఆఫీసునుంచి వచ్చేటప్పుడు కొని, తీసుకొస్తాను.")

**అలివేలు** : (టిఫిన్ చేస్తూనే ... సెల్ ఫోన్‌లో) అలాగే.... కాని పాల వాడు ఇంకా రాలేదు. టిఫిన్ చేసిం తర్వాత బైటకు వెళ్లి రెండు పాల పేకెట్లు తీసుకొని రావాలను కొంటున్నాను.

**రఫీ** : (సెల్ ఫోన్‌లో "నువ్వు వెళ్లకు... రిస్క్ తీసుకోకు ... ఈ వాల్టికి పాలు లేక పోయినా పర్వాలేదులే... నేను వచ్చేటప్పుడు రెండు పాలపేకెట్లు తెస్తాను. బైట పరిస్థితులు బాగోలేదు. ఎప్పుడైనా అల్లర్లు జరగవచ్చు అనుకొంటున్నారు. జాగ్రత్త. బైటకు రాకు.")

**అలివేలు** : (టిఫిన్ చేస్తూనే ... సెల్ ఫోన్‌లో) అలాగే ... వెళ్లను లెండి... డోన్ట్ వరీ. (సెల్ కట్టేసింది, టిఫిన్ చేసి ప్లేట్ వంటగదిలోకి పట్టుకెళ్లింది.)

---

**పాలవాడు** : అమ్మగారూ... పాలు. లేటయిపోయాను. అమ్మగారూ... వేన్ రావడం లేటయి పోయింది.

**అలివేలు** : (లోపలి నుంచి- " నీకోసమే చూస్తున్నా ... సరే మొత్తానికి వచ్చావు. టీపాయ్ మీద పెట్టి వెళ్లు... తీసుకుంటాను.")

**పాలవాడు** : ఇప్పటికే లేటయింది ... వస్తాను. బైట అల్లర్లు... భయం భయంగా ఉంది... నేను క్రీస్టియన్‌ని ... నాకు పర్వాలేదు ... మీరు జాగ్రత్తమ్మా. రోజులు బాగాలేదు. మనుషులు మీద నమ్మకాలు పోయాయి. మనుషులు మృగాల్లా ప్రవర్తిస్తున్నారు. మానవత్వం మంటగలసి పోతోంది. జాగ్రత్త అమ్మగారూ... వస్తా...

**అలివేలు** : (లోపలి నుంచి- "అలాగే లే...చేతిలో పని ఉంది. వెళ్లి రా...")

**పాలవాడు** : (బైటకు వెళ్తాడు.)

---

(బైట పోలీసుల ప్రకటన మైక్‌లో వస్తోంది.)

("యావన్మందికి విజ్ఞప్తి ఏమనగా... టౌన్‌లో ఒన్ ఫార్టీ ఫోర్ సెక్షన్ విధించాం.. ఎవరూ అనుమతిలేకుండా సభలూ... సమావేశాలూ జరపకూడదు. గుంపులు గుంపులుగా జనం ఉండకూడదు. ప్రజలారా... పుకార్లు నమ్మకండి... అల్లర్లులో పాల్గొనకండి. అప్రమత్తంగా ఉండండి. ప్రజలారా... జాగ్రత్త..")

---

(రషీద్ బైట నుంచి నెమ్మదిగా డ్రాయింగ్ రూంలోకి ప్రవేశిస్తాడు. అటూ..ఇటూ.. చూస్తుంటాడు. ఎవరూ లేకపోవడం గమనించి, ఎడమ గదిలోకి తెర తొలగించి, తొంగి చూస్తాడు. ఎవరూ లేరని గుర్తించాడు. తర్వాత కుడి గదిలోకి తెర తొలగించి, తొంగి చూస్తాడు. ఎవరూ లేరని తెలుసుకున్నాడు. వంటింట్లో అలికిడి అయ్యింది. అటుగా వెళ్లకుండా జాగ్రత్త పడ్డాడు.

నెమ్మదిగా వెళ్లి దిగువ కుడి ప్రక్కన ఉన్న బీరువా వెనుక దాక్కున్నాడు. అంటే ప్రేక్షకులకు బాగా కనిపిస్తాడు, కాని డ్రాయింగ్ రూంలో మధ్యన, ఎగువ భాగాలలో ఉన్న వారికి కనిపించడు.)

**రషీద్** : (రహస్యంగా సెల్‌లో మిత్రుడు, మౌలానాతో మాట్లాడతాడు.)
హలో... నేను రషీద్‌ని... నేను ఇంట్లోకి వెళ్లిపోయాను. మౌలానా నీ పని మర్చిపోకు. ఆమె వస్తున్నట్లుంది. ఓ.కే. (సెల్ కట్టేశాడు.)

**అలివేలు** : (లోపల నుంచి డ్రాయింగ్ రూంలోకి వచ్చి , వీధి తలుపు వేసి వస్తుంటుంది. సెల్ రింగ్ అయ్యింది. సెల్ తీసుకొని ... ) హలో ... ఎవరు?

**మౌలానా** : ("మీరు ప్రమాదంలో ఉన్నారు జాగ్రత్త... మీ ఇంట్లో ....")

**అలివేలు** : మా ఇంట్లో అంటే ...?

**మౌలానా** : ("రఫీ గారి ఇంట్లో. నాకు తెలుసు. మీ మంచి కోరి చెప్తున్నా... జాగ్రత్తగా వినండి. మీరు మతాలు పట్టించుకోకుండా పెళ్లి చేసుకున్నారని కిట్టని వాళ్లు మీ ఇంట్లో టైమ్ బాంబ్ పెట్టారు. అది పది నిముషాల్లో పేలిపోతుంది. దయచేసి ఇంట్లోంచి పారిపోండి. విలువైనవి ఏవైనా ఉంటే కూడా తీసుకుపోండి. వెంటనే వెళ్లిపోండి." ఫోన్ కట్ చేశాడు.)

**అలివేలు** : హలో.. హలో.. (సెల్ కట్ అయ్యింది. వెంటనే రఫీకి ఫోన్ చేసింది.) రఫీ.. డార్లింగ్ ... నేను.

**రఫీ** : ("నేను అర్జెంట్ పనిలో ఉన్నాను. తర్వాత ఫోన్ చెయ్యి.")

**అలివేలు** : లేదు. ఇది చాలా అర్జెంట్. నేను చాలా ప్రమాదంలో ఉన్నాను.

**రఫీ** : ("ఏమిటి?ఎలా?")

**అలివేలు** : మన ఇంట్లో టైం బాంబ్ పెట్టారట... పదినిమిషాల్లో పేలిపోతుందట... విలువైన వస్తువులు తీసుకుని పారిపొమ్మని ఎవరో ఫోను చేసి చెప్పారు.

**రఫీ** : ("అయితే వెంటనే పారిపో... నిజమా కాదా? అని ఆలోచించకు ముందు నీ ప్రాణాలు కాపాడుకో... ఇప్పుడే వచ్చేస్తున్నాను. పోలీసులకు నేను చెప్తానులే... ముందు నువ్వు వెళ్లిపో.." సెల్ కట్ చేశాడు.)

(అలివేలు ఆతృతగా టైం బాంబ్ ఎక్కడుందోనని రెండు నిమిషాలు అన్నిచోట్లా వెతుకుతుంది. చాలా టెన్షన్ ఫీల్ అవుతుంది.

ఆమె, తన దగ్గరకు రావచ్చుననే భయంతో, దాగివున్న రషీద్ వెంటనే తన వద్దనున్న చాకు తీసి రెడీగా ఉంటాడు. కాని ఆమె దగ్గరకు రాదు.

బంగారం, డబ్బు కొన్ని పేపర్లు లోపల గదుల్లోంచి తెచ్చి, టీపాయ్ మీద పెట్టిన సూట్ కేస్‌లో ఆమె పెట్టింది.

ఆమె సూట్ కేసు తీసుకొని, హేండ్ బ్యాగ్ పట్టుకొని ముందు తలుపు తీసి వెళ్తుంది.

దాగివున్న రషీద్ వెంటనే  చాకును, రఢీగా పట్టుకొని, వెంబడిస్తూ వెళ్తాడు, ముందు గుమ్మం దాటిన వెంటనే బైట "ఆగు...పెట్టె ఇలా ఇయ్యి... లేకపోతే చంపేస్తాను" అంటాడు.

బైట అలివేలు కెవ్వున కేక వినిపిస్తుంది. "అమ్మో" అని అరుస్తుంది.

బైట రషీద్ పెట్టె లాక్కొని, బైట నుంచి అలివేలును ముందు గుమ్మంలోంచి డ్రాయింగ్ రూంలోకి తోసి వేస్తాడు.)

**అలివేలు** : (వీధి గుమ్మంలోంచి, డ్రాయింగ్ రూంలోకి, పొట్టలో దింపిన కత్తిని పట్టుకొని, బాధగా ఏడుస్తూ వస్తుంది.) అమ్మో... అమ్మో... అయ్యో... (భుజానికి తగిలించుకొని ఉన్న హేండ్ బ్యాగ్ లోంచి సెల్ ఫోన్ తీసి భర్తకు ఫోన్ చేసింది.) హలో నేనండీ.. ఎవరో ఒక ముస్లిం ... అబ్బా... మన ఇంట్లోకి చొరబడి ... అబ్బా...నేను సూట్‌కేస్‌లో బంగారం, ... డబ్బు పట్టుకొని వెళ్తుంటే ... బలవంతంగా లాక్కొని ... నన్ను చాకుతో పొడిచి వెళ్లి పోయాడు ... అబ్బా...

**రఫీ** : (సెల్ ఫోన్‌లో "నేను వచ్చేస్తున్నానను .... హాస్పటల్‌కి వెళ్దాం... బాంబ్ లేదేమో... బంగారం, డబ్బు కోసం, ప్లాన్ చేసి నీకు ఫోన్ చేసి ఉంటారు... వచ్చేస్తున్నాను..." ఫోన్ కట్ చేశాడు.)

**అలివేలు** : (సెల్ ఫోన్‌తో  బాబుకు ఫోన్ చేసింది.) రాం నేను అమ్మని....

**రాంరహీం**: (సెల్ ఫోన్‌లో " అమ్మా... నాకు శెలవిచ్చారు. ఆటోవాలా కోసం చూస్తున్నాం.. వచ్చేస్తున్నా... ")

**అలివేలు** : (సెల్ ఫోన్‌లో) అబ్బా .... అమ్మా....

**రాంరహీం**: (సెల్ ఫోన్‌లో " అమ్మా.. ఏమిటమ్మా ... ఏమైంది?....")

**అలివేలు** : (సెల్ ఫోను చేతిలోంచి జారిపోయింది. గిలగిలా కొట్టుకొని టీ పాయ్ వద్ద అచేతనంగం పడి, ప్రాణం విడిచింది.)

**మౌలానా** : (బైట నుంచి డ్రాయింగ్ రూంలోకి నెమ్మదిగా అటూ... ఇటూ... చూస్తూ వచ్చాడు. పరిస్థితులు గమనించాడు. అలివేలు కదలకుండా పడివుంది. సెల్ ఫోన్‌లో రషీద్‌తో ... రహస్యంగా) నేను ఆ యింటికి వచ్చాను ... నువ్వు ఎక్కడున్నావ్...

**రషీద్** : (సెల్ ఫోనులో ... " అరే... నేను నీకోసం ప్రక్క వీధిలో హోటల్‌కి వచ్చేశాను. మన ప్లాన్ సక్‌సెస్ అయ్యింది. నగలు డబ్బుతో పారిపోవాలనుకుంది. లాక్కోచ్చేశాను.")

**మౌలానా** : ఏమిటి ఆమెను చంపేశావ్?

**రషీద్** : (సెల్ ఫోనులో ... " అరే... ఆమె ఎదురు తిరిగింది.. అందుకే వేసేశాను. హిందూ - ముస్లిం గొడవల్లో పోయిందనుకుంటారులే.... వచ్చేయ్ .. తొందరగా...")

**మౌలానా** : (సెల్ కట్టేసి.... ఆమె మెళ్లో నగ, చేతి గాజులు లాక్కొని వీధిలోకి  బైటకు తొందరగా వెళ్లిపోతాడు) ---------------------------------------------------

---

**రఫీ** : (వీధి గుమ్మంలోంచి డ్రాయింగ్ రూంలోకి తలకి బలమైన గాయంతో రక్తం కారుతూ వుండగా వచ్చాడు.)

అలివేలూ.... అలివేలూ... నన్ను కూడా హిందువులు కొట్టారు. మన ఇంటి ముందే గుంపుగా వచ్చి కొట్టారు. అమ్మా... ఎంత దారుణం ... ఈ మారణ హోమం.. ఈ నర మేధానికి అంతంలేదా?.. అలివేలూ... ఇంకోవిషయం... మా ఆఫీసులో సుబ్బారావులేడూ... వాడూ ఆ గుంపులో ఉన్నాడు.... వాడే నన్ను వెనుక నుంచి కర్రతో కొట్టాడు. నమ్మక ద్రోహి.. బ్రూటస్.. ఎవడో కాదు వీడే...

(నెమ్మదిగా అలివేలు దగ్గరకు వచ్చి చూస్తాడు... ఆమెను కదుపుతాడు... బోరున ఏడుస్తాడు.)

అలివేలూ .. ఈ సమాజం మన పెళ్లికి అంగీకరించలేదు.. మనకు అభ్యంతరం లేకపోయినా.. సరిగ్గా బ్రతకనివ్వలేదు కూడా.... అమ్మా... చివరికి మనల్ని చంపితేగాని ఈ మనుషులకు తృప్తి కలగలేదు.. అయ్యో... దేవుడా మేము ఏం పాపం చేశాం. మతమే కారణమా? మతమే అడ్డంకిగా నిలిచిందా? మనుషుల్లో మానవత్వం ఏమైపోతోంది? అల్లానే దేవుడని... రాముడే దేవుడని ... ఈ మనుషులు కొట్టుకుంటుంటే నిజంగా ఆ దేముడే వుంటే ఈ మనుషుల్ని క్షమిస్తాడా? ఏది సత్యమో ఈ మనుషులకు ఎలా తెలుస్తుంది. మనుషులంతా ఒక్కటేనని... కలసి మెలసి జీవించాలని... ఎప్పుడు తెలుసుకుంటారు. దేవుళ్లు మనుషులుగా పుట్టి జీవించి చూపలేదా? .. ఆ మార్గం తెలియదా? అది నేర్చుకోరా? జీవిత సత్యం మనుషులుగా జీవిస్తూ తెలుసుకోలేరా? సత్ ని ఎప్పుడు తెలుసుకుంటారు?

అబ్బా .... (సెల్ ఫోన్‌లో కొడుకుతో...) బాబూ ... రహీం... అమ్మని ఓ ముస్లిం పొడిచేశాడు. చనిపోయింది. (ఏడుస్తూ) నన్ను హిందువులు కొట్టేశారు. నేను కూడా ఇక బతకను.. అబ్బా...

**రాంరహీం**: (సెల్ ఫోన్‌లో "డాడీ... నేను వచ్చేస్తున్నాను .. డాడీ... " ఏడుస్తాడు)

**రఫీ** : బాబూ.... నేను నిన్ను రహీం అనే పిలిచేవాణ్ణి... అమ్మ నిన్ను రాం అనే పిలిచేది. నీవే మాకు రాముడు... రహీం.... మరి మా బిడ్డగా నువ్వు ఏ మతం? ఏ మతస్థులూ నిన్ను పట్టించుకోకుండా వదిలేస్తారని దేవుణ్ణి ప్రార్థిస్తాను. నువ్వు జాతి మతాలకు అతీతంగా బ్రతుకు.. నీవు విశ్వ మానవుడు కావాలి. (ఏడుస్తాడు.)

**రాంరహీం**: (సెల్ ఫోన్‌లో "డాడీ... ఆటో వచ్చేసింది. లోపలికి వస్తున్నా డాడీ..." ఏడుస్తాడు)

**రఫీ** : అల్లా ... నా బిడ్డను కరుణించు. (అంటూ తల పట్టుకుని నేలకొరిగి పోతాడు.)

**రాంరహీం**: (వీధిలోంచి కంగారుగా డ్రాయింగ్ రూంలోకి ఏడుస్తూ వస్తాడు.) అమ్మా... అమ్మా... డాడీ... డాడీ... (ఇద్దరిని పట్టుకొని బోరున ఏడుస్తాడు.) ఓ అల్లా ... ఓ రామా... నాకు తల్లి తండ్రులు లేకుండా చేశారా? నాకు మీరే దిక్కు... నాకు ఏ మతం వద్దు .. ద్వేషించే ఈ మనుషులే నాకు వద్దు. అందరినీ ప్రేమించే మనుషులే నాకు కావాలి. అమ్మా.... డాడీ .... (వాళ్ల మీద పడి ఏడుస్తాడు.)

---------------------------- (తెర పడింది.)--------------------------------

---

***గమనిక***: 2000 'మిలీనియం సంవత్సరం'లో వేడుకలలో, నటాలి "సిల్వర్ జూబిలీ ఇయర్" ప్రారంభోత్సవ వేడుకలలో, "ప్రయోగాత్మక నాటకరంగ దినోత్సవం" వేడుకలలో, శ్రీకొత్తపల్లి బంగార రాజు (రారాజు) 53 వ, జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా...

సాగర భారతి      ది. 29-01-2000

# జన్మదిన శుభాకాంక్షలు

ప్రియ మిత్రులు శ్రీ బంగారు రాజు గార్కి
ఆశః పూర్వకముగా బంగారేశ్వర శర్మ -

1-2-2000 న మీ పుట్టిన రోజు వేడుకలు
బాగా జరగాలి అని ఆకాంక్షిస్తున్నాను -

" కొత్తపల్లి రసాలము ఉత్తమంబు పేరు వి
న్నంతనే నోరు నూరు చేయు మీరు ' బంగారు రాజులు '
మిత్రవర్య నూరు వత్సరాలు మనుడ నూనమైన సిరిని,
కీర్తిని మీ కిచ్చి సింహగిరిని కొలువు దీరిన శ్రీహరి కోర్కె దీర్చు ॥ "

**- వి. బంగారేశ్వర శర్మ**

వేదిక - రాష్ట్ర సమాచార కేంద్రం-విశాఖ. లో "విశాఖ సాహితి"- 'ప్రయోగాత్మక నాటక రంగం-నటాలి' అనే అంశంపై శ్రీ కొత్తపల్లి బంగార రాజు ది.07-02-2000 న ప్రసంగమునుకు హాజరయి శ్రీ వి. బంగారేశ్వర శర్మ గారు ప్రత్యక్షంగా దీవించారు.

ప్రయోగాలకు విమర్శలెక్కువ! ది.27-07-2012

" వందేమాతరం " ఎందరో మహానుభావులు! అందరికీ వందనాలు!!

ఇది 1980 వ దశకంలోనే పథకంవేసి రాశాను కాని కాగితాలు పోయాయి. ఆలోచనలో ఉంది. మదిలో మెదులుతూనే ఉంది. సత్ (స్వీయ నటనా నాటిక), మాయామయము (దృశ్యంలో నటుడు లేని నాటిక) ప్రయోగాలు రాసినట్లు మొట్టమొదటిసారిగా 2002 అమెరికా తెలుగు మహాసభల్లో ప్రకటించాను. తర్వాత నా పుస్తకాల వెనుక పేజీలో కూడా తెలియపర్చాను.

నేను మామూలుగా తక్కిన ప్రయోగాలు చేసినప్పుడే పెద్ద విమర్శకు గురయ్యేవాడిని నటుడు లేని నాటిక రాశాననేసరికి ఇంకా విమర్శలు ఎక్కువ అయ్యాయి. నటుడు కనిపించకపోతే నాటకం ఎలా అవుతుందని? గుచ్చిగుచ్చి అడిగేవారు. నేనేదో పిచ్చిపని చేసినట్లు ఎగతాళి కూడా చేసేవారు. అందుకే అమెరికా సభలో ప్రకటించాను. అక్కడ వారు గ్రహించగలరనే ఆశతో నా ప్రసంగంలో చెప్పాను.

నేను చేసిన ఎన్నో ప్రయోగాలను అప్పటికప్పుడు జనం అంగీకరించక పోయినా తర్వాత కాలంలో ఏదో మీడియాలో కాస్తో కూస్తో పోలికలున్నప్పుడు నోరుమూసుకొనేవారు. అప్పుడు కూడా మీరే ఆద్యులని మెచ్చేవారు కాదు.

నా గురువుగారు డా॥ గోపాల కృష్ణ అబ్బూరి బోధించినట్లు - నేను కృష్ణుడు వేషం వేసి, 101 వ వాడిని అనిపించుకోదలుచుకో లేదు... ప్రయోగం చేసి మొట్టమొదటి వాడిగా నిలవాలనే ప్రయత్నం చేస్తున్నాను.

ఒక ప్రయోగం రాసిం తర్వాత మరో ప్రయోగం రాయగలనా? అనే సంశయం నన్ను వెంటాడేది. మరో ప్రయోగం ఏం చెయ్యాలి? అసలు వ్రాయగలనా లేదా? అనిపించేది. అయినా అనేక ప్రయోగాలకు రూపకల్పన చేయగలిగే సృజనాత్మక శక్తిని భగవంతుడు నాకు ప్రసాధించాడు. అవి నాలోనే దాచుకోకుండా పుస్తక రూపంలో తీసుకొస్తున్నాను. ఎందరో గొప్ప రచనలు కూడా ప్రదర్శించనివి ఉన్నాయి. సాహిత్యనాటకాల్లా సాహిత్యరంగంలోనే దర్శనమౌ తున్నాయి. అవి రంగస్థల కాంతుల్లో కనబడలేదు. ఈ అభిరుచిగల వారెవరైనా ప్రదర్శిస్తారనే ఆశతో అక్షరాల్లో నిక్షిప్తం చేస్తున్నాను.

నూతిలో దూకిన స్త్రీ, గేటు దగ్గర వదిలేసిన పసిపాప పాత్రలు ఉన్నా కనిపించవు. స్త్రీ కంఠస్వరం, పాప ఏడుపులు ఉన్నాయి. నేపథ్యలో గేయాలు పాడటం, సంగీతం ఉంది. స్మశానవాటిక దృశ్యబంధం ఉంది. కథ, ఇతివృత్తం, పాత్రలు, ఆలోచనలు, మాటలు, పాటలు, సంగీతం, దృశ్యం నాటకానికి సంబంధించిన అన్ని మూలాంశములు అరిస్టాటిల్ 'పొయిటిక్స్'లో నిర్వచించినట్లు ఉన్నప్పుడు, ఇది నాటిక అయితీరుతుంది. ఎవరెన్ని విమర్శలు చేసినాసరే!

ఈ పుస్తకంలో ప్రస్తావించిన ప్రయోక్తలకు, సహకరించిన వ్యక్తులకు నా కృతజ్ఞతలు.

సర్వేజనః సుఖినోభవంతు ! జైహింద్ !!! కొత్తపల్లి బంగార రాజు

అంకితం - సాయి భగవాన్ కు భక్తితో -



తెలుగులో తొలి ప్రయోగం

# మాయామయము

(దృశ్యంలో నటుడు లేని నాటిక)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )

64 ఈ


నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

---

# మాయామయము

(దృశ్యంలో నటుడులేని నాటిక)

---

(సమయం : సాయంకాలము.

స్థలం : స్మశానవాటిక.

ఓ చితి మంట ఆరిపోయే దశలో ఉంది. పొగలు మాత్రం వస్తున్నాయి. అక్కడక్కడ కపాళాలు, ఎముకలు, కుండ ముక్కలు, గుడ్డ ముక్కలు, కాగితాలు, కఱ్ఱ ముక్కలు, పడి ఉన్నాయి. ఓ ఎండు చెట్టు ఉంది. మరో ప్రక్క పచ్చ చెట్టు ఉంది. ఓ నుయ్యి మధ్యలో ఉంది. రంగస్థలం వెనుక తెల్లని తెర / గగనిక ఉంటుంది.)

(పాత్రలు అదృశ్యం - నేపథ్య గాత్రం - నేపథ్య సంగీతం - **SPECIAL LIGHTING AND SOUND EFFECTS** - దృశ్యాలంకరణ - రంగోద్ధీపనము - దృశ్యం తో - నాటిక గమనం ఉంటుంది.)

(తెర లేచింది.)

---

(తెర తీస్తుండగా, ఓ భాగ్యురాలి కేక వినబడుతుంది. అంటే ఆ స్త్రీ నూతిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసు కొంటోంది. ఆమె కనిపించదు. కెవ్వున కేక మాత్రం వినబడుతుంది.)

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

స్వర్గనరకముల ఛాయాదేహళి,<br>
తెలి, నలి తలుపులు తెరచి, మూసికొని-<br>
సర్గ విలయ హేమంత వసంత<br>
ధ్వాంత కాంతి విక్రాంతి వేళలో,

చావు పుట్టుకల పొలిమేరలలో
ఆవులించె నొక చితాగ్ని కుండం!
అనాథజీవుల సమాధులన్నీ
అఘోరించి ఘోషించాయి!
----------- (శ్రీశ్రీ, మహాప్రస్థానం, జ్వాలాతోరణం, 25 వ పేజీ)

---

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యా ... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? నేను బావిలో ఉన్నాను. (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) ఎవరుంటారు ఈ స్మశానంలో.. ఆత్మహత్య చేసుకోవాలని అనవసరంగా ఈ బావిలో దూకాను.... ఇందులో సరిగ్గా నీళ్లు లేవు. చచ్చినట్లు బ్రతకాల్సిందే! చావడానికి కూడా నీళ్లు కరువయ్యాయి. చావుకు నోచుకో లేదు. దురదృష్టం నా వెంటే ఉంది. (పైకి బిగ్గరగా) అయ్యా.. ఎవరన్నా ఉన్నారా అక్కడ?....)

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

నోరావులించి
నీరింకిపోయి నిలుచుందొక ఒంటరిబావి!
దారుణములైన కథలున్నవి దాని గురించి!
చెప్పనా, చెప్పనా, ఆ బావి గురించి?
విప్పనా, విప్పనా, నా విషాల సంచి? ------

భూతాలూ, భేతాళాలూ దాగుడు
మూతాలాడుతాయా నూతిలోతులో
పాతాళ లోకానికి పావంచాలా
నూతి దిగువనే ఉన్నాయట!
చెప్పనా, ఇప్పుడే ఆ నూతి గురించి?
ఇప్పుడే, అంతా వినండి శ్రద్ధ వహించి. ------

ఊరావరించి ఒకటే
ఆకాశమంతగా ఆవులించి
అగాధ దారుణగాథ లెన్నెన్నో  దాచిన బావి,
వినిపించనా మరి ఆ బావిగురించి?
సవరించనా ఇక నా భీకర బీభత్స విపంచి? ------
జీబుగా చీదరగా ఎన్నో
చెట్లూ చేమలూ దాని నిండా,
శాఖోపశాఖలుగా విస్తరిల్లి
కాశీమజిలీ కథల్లాగ,
ఆ నూతి నోట ఒక్కొక్క చీకటిమాట
నే విన్న పాట ఒక కొన్ని ఉపద్రవాల మూట!
ఆ నూతిలో చిక్కని చీకట్లు
కాలం కాలిని పొగ వాసన!
అందులోని నిశ్శబ్దం కూడా
అదో మాదిరిగా అరుస్తుంది!
చెప్పనా? చెప్పనా, ఆ బావి గురించి?
విప్పనా? విప్పనా, నా విషాల సంచి? ------

------- రకరకాలుగా ఒకే కథకు
రంగులు పూశారో యేమో!
రకరకాల నరకాల వికారాలే
రాజ్యం చేస్తాయా నూతిలో!

------ నాలుగైదు కథలకి ఆ బావి
నాటకరంగమో యేమో?
ప్రజల నోళ్ళలో పడి ఆ కథలే
బావి రూపు తాల్చాయేమో?

------ అమాయకురాలి భయంకరమైన అరపు

----------- (శ్రీశ్రీ, 1+1=1, ఒంటరి బావి, 91 వ పేజీ)

---

(సూర్యాస్తమయ సమయం. దూరాన గుడి గంటలు వినిపిస్తున్నాయి. పక్షుల అరుపులు కూడా వినవస్తున్నాయి.)

---

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యా ... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? నేను బావిలో ఉన్నాను. ఎవరూ లేరా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడు- సుందరం. తల్లి తండ్రులను వదలి వెళ్లి వాడితో కాపురం చేశాను. పాప కూడా ఈ మధ్య పుట్టింది. సుందరం నన్ను వదిలేసి మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. మోసం చేశాడు. దగా చేశాడు. (బిగ్గరగా అరుస్తూ) అయ్యా.. ఎవరైనా ఉన్నారా అక్కడ?)

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

అవి ధరాగర్భమున
మానవాస్థికా పరంపరలు!
సుప్త నిశ్శబ్ద సంపుటములు!
అట నొకే దీర్ఘ యామిని!
ఆ నిశా శ్మశాన శయ్యకు
ప్రాతః ప్రశక్తి లేదు!
ఆ యగమ్య తమో రహస్యాంగణాన
తాండవించును
మృత్యు శైతల్య మొకటె
అవి నితాంత హేమంత
హృదంతరంత రనుభవాళి
ఘనీభవించిన సమాధులు.

ఆ మనుష్యాస్థికలు
నిద్రలో మునింగి
సంచరించును భైరవస్వప్న వీథి
అవి చలించును తమ
చర్మ కవచ మెపుడో
బ్రతికిన దినాల
తలపోత బరువుచేత
నా కనుంగవ కన్నీళులై కరంగు
నవి యొనర్చెడు నీరవాహ్వాన మెరిగి
ఇంత శోషిల్లునేలో నా హృదయ పుటము
వణకునేటికొ నా అస్థిపంజరమ్ము.

----------- (శ్రీశ్రీ, 1+1=1, సుప్తాస్థికలు, 55 వ పేజీ)

---

(దగ్గరలో రోడ్డు మీద పయనించే మోటారు సైకిల్లు, కార్లు, లారీలు, హారన్ల మోత వినిపిస్తుంటుంది. ఆకాశంలో విమాన విహరిస్తోంది. పై నుంచి దాని శబ్దం వస్తోంది.)

---

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యా ... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) నా పాపని ఆ గేటు దగ్గర రోడ్డు ప్రక్కనే వదిలేశాను. దానిని ఎవరైనా తీసుకొని పోయి పెంచుకుంటారని... (పాప ఏడుపు వినిపిస్తుంది.) అదిగో .. పాప ఏడుపు వినిపిస్తోంది... అయ్యో ... దానిని ఇంకా ఎవరూ తీసుకొని పోలేదా?.. ఆడపిల్ల కదా? ఎవరూ తీసుకొని పోరేమో....అయ్యో (ఏడుపు)...)

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

ఎవరూ లేరా?
ఇదేమిటీ విచిత్ర గానం?
ఇదేమి టీ తమస్సముద్రం

ఎవరూ లేరా?
దీని పేరు ఒంటరితనం
ఇది మన రెండో నైజం
చంద్రుడులేని  చీకటి వేళ
వెన్నెలకై వెదకకు నేస్తం.
చీపురు పుల్లల గుసగుసలు
చీమల ఏకాంతం
గడియారాల తిరుగుబాటు
కంకాళాల గలగలలు
మంటల గంటల చప్పుడు
మస్తిష్కంలో నిప్పులు
ఈ పాతాళ లోకాంచలాల
ఏవో జీమూత  మయూరాలు.

ఎవరయ్యా
పలకరేం పులకరేం ఎవరూ?
ఇవి మరణపు సరిహద్దులా,
జననపు పొలిమేరలా?
పాపపు పరిసరాలా?
పుణ్యపు పరిమళాలా?

----------- (శ్రీశ్రీ, 1+1=1, బలి, 101 వ పేజీ)

---------------------------------------------------------------------

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యో ... ఎవరక్కడ?  ఎవరన్నా ఉన్నారా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) చావాలని దూకాను...  నీళ్ళు లేక బతికిపోయాను. అంతా చీకటి .... ఒంటరితనం ...  బ్రతుకు భయంతో  చావాలనుకున్నాను.)

---------------------------------------------------------------------

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

ఇది నా జన్మభూమి
ఇదే నా స్మశానం
మరణాన్ని పరుచుకొని
ఒంటరి తనాన్ని కప్పుకొని
నిర్లిప్తతను ధరించి
నిస్పృహను వరించి
విరించిని జయించగల
విపంచి నినదించాను
ఇది నా ఇంకొక తనం
నా వంటరితనం
అగమ్యం నా గమ్యం
అమేయం నా ధ్యేయం
అనంతం నా ధ్వాంతం
అశాంతి నా కాంతి.

----------- (శ్రీశ్రీ, 1+1=1, బలి, 103 వ పేజీ)

---

(చీకటి పడుతోంది. వెన్నెల రాత్రి. దగ్గరలో రోడ్డు మీద పయనించే మోటారు సైకిల్లు, కార్లు, లారీలు, హారన్లు మోత వినిపిస్తుంటుంది. వాటి లైట్స్ గగనిక మీద పడుతు వింతకాతులు వెదజల్లుతున్నాయి. కాంతులుతో పాటు నీడలు పడుతున్నాయి.)

---

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యో ... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) అదిగో .. (పాప ఏడుపు) పాప ఏడుస్తోంది... ఎవరూ దాన్ని తీసుకు పోలేదా? ... రోడ్డు మీద అంత మంది జనం పోతున్నారు... ఏ ఒక్కరికీ దయ లేదా?... )

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

నీవుచూసే వెకిలిచూపూ,
నీవుతీసే కూనిరాగం
మాకుతెలియని నీ ప్రపంచపు
మహారణ్యపు చిక్కుదారులు!

వెర్రిదానా! కుర్రదానా! (వెర్రివాడా! కుర్రవాడా!)
క్షమిస్తావా? సహిస్తావా?
బుద్ధిమంతుడు నీకు చేసిన (బుద్ధిమంతులు నీకు చేసిన)
దురన్యాయాన్ని?

----------- (శ్రీశ్రీ, మహాప్రస్థానం, ఉన్మాది, 44 వ పేజీ)

---

( స్త్రీ కంఠ స్వరం :
(బిగ్గరగా అరుస్తూ)అయ్యా... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) ఎన్నో కలలు కన్నాను.. అన్నీ ఆవిరైపోయాయి. నాకు అన్యాయం జరిగింది... నాతో నా బిడ్డకు కూడా అన్యాయమైపోయింది.(బిడ్డ ఏడుపు)......)

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

ఎగిరించకు లోహవిహంగాలను!
కదలించకు సుప్తభుజంగాలను!
ఉండనీ,
మస్తిష్కకులాయంలో!
మనోవాల్మీకంలో!

అంతరాళ భయంకర
ప్రాంతరాలనా నీ విహారం?
ముళ్ళదారినా నీ సంచారం?

పలికించకు మౌన మృదంగాలను!

కెరలించకు శాంత తరంగాలను!

హృదయంలో దీపం పెట్టకు!

మంత్రనగరి సరిహద్దులు ముట్టకు!

----------- (శ్రీశ్రీ, మహాప్రస్థానం, సాహసి, 28 వ పేజీ

---

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యా ... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) అయ్యో... (పాప ఏడుపు) ... పాప ఏడుస్తోంది ... గుక్కపట్టి ఏడుస్తోంది. (తను ఏడుపు) ఏమిటి ఒక్కసారే ఏడుపు ఆగిపోయింది... అయ్యో ... ఒక వేళ పాప చనిపోయిందా? ... లేక ఎవరైనా దాన్ని తీసుకున్నారా? ... ఏమైంది నా పాప? (తను ఏడుపు) ...)

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

చీకట్ల తోటలో కన్నీటిలోయ

కన్నీటి లోయలో కారుణ్యరేఖ

పాపాల కోనలో

పసిపాప నవ్వు

చీకట్ల కోనలో

చిన్నారి వెలుగు

మృత్యు నిశ్శబ్దాన

మృదు జీవరవళి

ఎముకల నిద్రలో

ఇంపైన కలలు

----------- (శ్రీశ్రీ, 1+1=1, సుప్తాస్థికలు, 60 వ పేజీ)

---

(చీకటి రాత్రి. కీచురాళ్ల శబ్దాలు. వెన్నెల రాత్రి, చంద్రుడు, నక్షత్రాలు గగనిక పై కనిపిస్తుంటాయి. దగ్గరలో రోడ్డు మీద పయనించే మోటారు సైకిల్లు, కార్లు, లారీలు, హారన్లు మోత వినిపిస్తుంటుంది. వాటి లైట్స్ గగనిక మీద పడుతు వింతకాతులు వెదజల్లుతున్నాయి. కాంతులుతో పాటు నీడలు పడుతున్నాయి.)

------------------------------------------------------------------------

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యా ... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) అంతా చీకటి మయం... నీళ్లన్నీ బురద మయం.. దాహం... దాహం ... నోరు ఎండిపోతోంది.... దోమలు కుడుతున్నాయ్... అయ్యో... ఎలా చచ్చేది ఇక్కడ?... ఇక చచ్చినట్లు బతకాల్సిందే! ...)

------------------------------------------------------------------------

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

లేదు సుఖం, లేదు రసం
చేదువిషం జీవఫలం!
జీవఫలం చేదు విషం.
చేదు విషం, చేదు విషం!

----------- (శ్రీశ్రీ, మహాప్రస్థానం, చేదుపాట, 45 వ పేజీ)

------------------------------------------------------------------------

( స్త్రీ కంఠ స్వరం :

(బిగ్గరగా అరుస్తూ) అయ్యా ... ఎవరక్కడ? ఎవరన్నా ఉన్నారా? (తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) బతకలేక చావాలనుకుంటే ఇదేం ఖర్మం! అంతా నా తల రాత.... అంతా మాయ... నుయ్యంతా చీకటిమయం... లోక మంతా మాయామయము ... సుందరం మాయమాటలు చెప్పాడు. నమ్మించి మోసం చేశాడు. చావాలను కున్నాను. ... కుదరలేదు ... జననం మన చేతుల్లో లేనట్లే .... మరణం కూడా మన చేతుల్లో లేదేమో....)

------------------------------------------------------------------------

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

జగతి మరపు, స్వప్నం, ని
శ్శబ్దం, ఇది
మాయ! మాయ!
మాయ! మాయ!
మాయ! మాయ!
మాయంటావూ? అంతా
మిథ్యంటావూ?

----------- (శ్రీశ్రీ, మహాప్రస్థానం, మిథ్యావాది, 76 వ పేజీ)

---

( స్త్రీ కంఠ స్వరం :

(తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) ఎవరైనా వస్తే బాగుండును.. ఎవరు వస్తారు ఈ స్మశానానికి ... శవమొస్తే జనం వస్తారు... అంతవరకూ నేను ఇంతే ... ఇక్కడ ఏడవ వలసిందే... కాటి కాపరి కూడా లేనట్లున్నాడే... శవం వస్తేనే వాడూ వస్తాడేమో... ఇక నాకు అతి ... గతీ లేదు. దేవుడే దిక్కు..... దేవుడా.. నన్ను రక్షించు..)

---

(గాలి హోరు, ఉరుములు, మెరుపులు, గాలివాన వచ్చేటట్లు వాతావరణం ఉంది.)

---

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

నడి సముద్రపు నావరీతిగ
సంచరిస్తూ, సంచలిస్తూ,
దిగులు పడుతూ, దీనురాలౌతూ (దీనుడౌతూ)
తిరుగుతుంటే .....
చండ చండం, తీవ్ర తీవ్రం
జ్వరం కాస్తే,
భయం వేస్తే,
ప్రలాపిస్తే ........

మబ్బుపట్టీ, గాలికొట్టీ,
వానవస్తే, వరదవస్తే,
చిమ్మచీకటి క్రమ్ముకొస్తే
దారితప్పిన బాటసారికి
ఎంత కష్టం!

తల్లడిల్లే,
కెళ్ళుగిల్లే,
పల్లటిల్లే బాటసారికి
ఎంత కష్టం!

గ్రుడ్డి చీకటిలోన గూబలు
ఘూకరించాయి!
వానవెలిసీ మబ్బులో ఒక
మెరుపు మెరిసింది!
వేగు జామును తెలియజేస్తూ
కోడి కూసింది!
విడిన మబ్బుల నడుమ నుండీ
వేగుజుక్కా వెక్కిరించింది!

----------- (శ్రీశ్రీ, మహాప్రస్థానం, బాటసారి, 40 వ పేజీ)

-----------------------------------------------------------------------

(తెల్ల వారింది. సూర్యోదయమైంది. దూరాన గుడి గంటలు మ్రోగుతున్నాయి. ఫ్యాక్టరీ సైరన్ కూసింది. వాహనాల హారన్ మ్రోగిన శబ్దాలు వస్తున్నాయి.)

-----------------------------------------------------------------------

( స్త్రీ కంఠ స్వరం :

(తనలో అనుకున్నట్లుగా కాస్త నెమ్మదిగా) ఏమిటా ఏడుపులు ? నా ఏడుపుకు మరికొన్ని ఏడుపులు తోడయ్యాయి... బహుశా... శవం వస్తోందేమో ... బంధువులు

ఏడుపులు వినిపిస్తున్నాయ్.. అవును... ఎవరో వస్తున్నారు.... తప్పకుండా నన్ను చూస్తారు ... నన్ను వెలికి తీస్తారు. ఇక నేను బతికి పోయినట్లే .... ఆ చచ్చినోడు ఎంత మేలు చేస్తున్నాడు. ఆ చచ్చిన వాడు ఎవడో? ఎవడైతే నాకేం? ఆ శవం రావడం నా అదృష్టం!)

---------------------------------------------------------------------------

నేపథ్య గాత్రం (మగ కంఠస్వరం):

అదిగో వస్తోంది
శవం ... శవం ...
అరిగో జనం
శోకం ... శోకం...

జననం పొందితే
మరణం తప్పదు

ఓ ప్రమాదం
ఈ మరణం
ఈ శవం
సుందరం శవం

ఓ ప్రమాదం
ఈ మరణం
ఈ శవం
సుందరం శవం

అతని బతుకు
ఆమెకు నరకం
అతని చావు
ఆమెకు స్వర్గం

అదే మాయ

అదే మాయ

అంతా మాయ

మాయామయం. ----------------( రారాజు, కవిత)

---

(బంధువులు శవాన్ని తీసుకొస్తున్నారు. వారి మాటలు, ఏడుపులు దగ్గరవుతున్నట్లు పెద్దగా వినబడుతున్నాయి.) (తెర పడింది.)

---

<u>గమనిక</u>: శ్రీకళా కౌముది 300 వ, " కళా సంగమం "లో ది.01-02-2002 శుక్రవారంనాడు సా॥ 6-00 గం॥ లకు పారిశ్రామికప్రాంతం, గాజువాకలో శ్రీకళా కౌముది కళా వేదికలో

**శ్రీ కొత్తపల్లి బంగార రాజు (రారాజు)**

55 వ, జన్మదినోత్సవ వేడుకసభలో "ప్రయోగాత్మక నాటకరంగ దినోత్సవం" వేడుకలలో

"ఆదర్శమూర్తులు - 1" పుస్తకావిష్కరణ మహోత్సవసభ

**జన్మదిన శుభాకాంక్షలు**

సీ॥ ఏ తల్లి గర్భగోళమున జనియించిన
పుత్రరత్నమో ఈ బంగారు రాజు హంసము
ఏ తండ్రి చేతులలో అల్లారు ముద్దుగా పెరిగిన
బాలబాలుడో ఈ సువర్ణ రాజ మయూరం
ఏ తాత ఒడిలో ఉయ్యాలలూగుచూ లాలించుకొన్న
మహానుభావుడో ఈ కనకపు గాన కోకిలము
ఏ అమ్మమ్మయింట ఆడుచు పాడుచు అందరికి
హాయిని అందిస్తున్న ఈ పసిడి శాంతి పావురము
తే॥ ఇతడే ఈనాటి మేటి ఉత్తమ కళా అభిమాని
అందరిలో ఆభ్యాయిత అభిమానముగొన్న కళామతల్లి
స్వర్ణ ఆంధ్రావని కళాకౌముది ఆకాశవాణి ముద్దుబిడ్డ
ఇతడే శ్రీశ్రీశ్రీ కొత్తపల్లి బంగారు రాజు సుమ్మా !

- **డా॥ పిళ్లా రాజపాత్రుడు,** ఎం.ఎ.,ఎం.ఎస్.,(ఎన్.డి.)
శ్రీ రాజశ్రీ నాట్యకళా మండలి, మల్కాపురం, విశాఖ.

---